జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

94402 31967

రంగారెడ్డి | గురువారం 24 సెప్టెంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 61 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail : prajajyothidaily@gmail.com



# వంటింటి బడ్జెట్‌పై పిడుగు

- పశ్చిమాసియా ఉద్రిక్తతలు, రష్యా--ఉక్రెయిన్ యుద్ధ ప్రభావం
- దిగుమతి వ్యయాల దెబ్బతో పైపైకి ధరలు
- తెలంగాణలో ఇప్పటికే లీటరుకు రూ.20--30 వరకు భారం
- సన్‌ఫ్లవర్, వేరుశనగ నూనెల ధరలు రూ.200కు చేరువలో, సోయా రూ.160పైనే, పామాయిల్ రూ.150
- మరో 7--8 శాతం పెంపునకు కసరత్తు

హైదరాబాద్: పండుగల వేళ వంట నూనె ధరలు సలసల కాగుతున్నాయి. దసరా, దీపావళి పండుగలకు సన్నాహాలు మొదలైన సమయంలోనే వంటింటి బడ్జెట్‌పై నూనె ధరలు మరోసారి భారంగా మారుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి పామాయిల్, సోయాబీన్, సన్‌ఫ్లవర్ నూనెల ధరలు పెరగడం.. పశ?చమాసియా ఉద్రిక్తతలతో రవాణా, బీమా వ్యయాలు అధికం కావడం.. రష్యా--ఉక్రెయిన్ యుద్ధ ప్రభావంతో సన్‌ఫ్లవర్ నూనె సరఫరాపై అనిశ్చితి.. రూపాయి బలహీనపడటం.. ఇవన్నీ కలిసి దిగుమతి వ్యయాలను పెంచుతున్నాయి. ఫలితంగా దేశీయ మార్కెట్ లో వంట నూనెల ధరలు ఏడాది కాలంలో 20 శాతం వరకు పెరిగాయి. ఇప్పటికే మార్చి నుంచి రెండు విడతల్లో 10--12 శాతం మేర ధరలు పెరగ్గా.. పండుగల డిమాండ్ నేపథ్యంలో మరో 7--8 శాతం పెంపు పరిశీలనలో ఉంది. కొన్ని నెలలుగా వంట నూనెల ధరలు పెరుగుతున్నాయి. హైదరాబాద్ సహా పలు ప్రాంతాల్లో రిఫైన్డ్ వెజిటబుల్, సీడ్ ఆయిల్స్ ధరలు మూడు నెలల వ్యవధిలోనే లీటరుకు రూ.20--30 వరకు పెరిగాయి.

## అనధికార నిర్మాణాలపై కఠిన చర్యలు చేపట్టాలి




**ఉప్పల్,సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి:** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అనుమతులకు విరుద్ధంగా కొనసాగుతున్న నిర్మాణాలు, ప్రజా భద్రతకు లేదా రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్న నిర్మాణాలపై తీసుకుంటున్న చర్యలను మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి, ఐఏఎస్ టౌన్ ప్లానింగ్ అధికారులతో ఎం ఎం సి ప్రధాన కార్యాలయం లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలో గుర్తించిన అనధికార నిర్మాణాల సంఖ్య, ఇప్పటివరకు జారీ చేసిన నోటీసులు, చేపట్టిన తొలగింపు చర్యలు, పూర్తయిన డెమాలిషన్ల వివరాలను కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న, రహదారులు, ప్రజా స్థలాలు లేదా భద్రతకు ఆటంకం కలిగించే నిర్మాణాలను ప్రత్యేకంగా గుర్తించి, నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## ఓటరు జాబితా ప్రక్షాళనకు పకడ్బందీ చర్యలు

**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి)** ఓటరు జాబితా ప్రక్షాళనలో భాగంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు ఎన్నికల యంత్రాంగం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సీ. సుదర్శన్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి నాగోల్ వార్డు కార్యాలయంతో పాటు కుర్మి కాలనీ, శాతవాహననగర్ కమ్యూనిటీ హాల్‌ను సందర్శించి ూ×=--2026 ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఎల్బీనగర్ జోనల్ కమిషనర్/ ఈఆర్వో శ్రీ వికాస్ మహతో పాటు సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు. సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల వివరాల సేకరణ, ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ,వివరాల పరిశీలన,పాత ఓటర్ల జాబితాలతో అనుసంధానం, వ్యత్యాసాల గుర్తింపు తదితర అంశాలపై అధికారులు వివరాలను పరిశీలించారు.




## జేఎన్‌టీయూ-మియాపూర్-రైదుర్గ్ మెట్రో కారిడార్‌లో ట్రాఫిక్ మొబిలిటీ

### లాస్ట్-మైల్ కనెక్టివిటీపై సమీక్ష




**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** జేఎన్‌టీయూ--మియాపూర్--రైదుర్గ్ మెట్రో కారిడార్‌లో ట్రాఫిక్ మొబిలిటీ,లాస్ట్-మైల్ కనెక్టివిటీ అంశాలపై సీఎంసీ ప్రధాన కార్యాలయంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎంసీ కమిషనర్,ఆర్టీసీ ఎండీ, సైబరాబాద్ పోలీస్ కమిషనర్, సైబరాబాద్ జాయింట్ పోలీస్ కమిషనర్ (ట్రాఫిక్), సైబరాబాద్ జోనల్ కమిషనర్లు,వివిధ శాఖల అధిపతులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రతిపాదిత ట్రాఫిక్ మొబిలిటీ ū లాస్ట్-మైల్ కనెక్టివిటీ స్టడీపై సమీక్ష నిర్వహించారు.మెట్రో స్టేషన్ల నుంచి ప్రయాణికులు, పాదచారులు, విద్యార్థులు తమ గమ్యస్థానాలకు సురక్షితంగా, సౌకర్యవంతంగా చేరుకునేలా కారిడార్‌లో సమగ్ర మొబిలిటీ వ్యవస్థను అభివృద్ధి చేయడంపై ప్రధానంగా చర్చించారు .ప్రతిపాదిత అధ్యయనంలో కింది అంశాలను పరిశీలించనున్నారు .నిరంతర ఫుట్‌పాత్ కనెక్టివిటీ: సుమారు 8.5 కి.మీ. కారిడార్లో ఫుట్‌పాత్‌లకు సంబంధించిన మిస్సింగ్ లింకులు, పాదచారుల క్రాసింగ్‌లు, ఆక్రమణలు, సురక్షితం కాని ప్రాంతాలను గుర్తించి అవసరమైన మెరుగుదలలను పరిశీలించడం.ఆటో రిక్షా, ఫీడర్ కనెక్టివిటీ: మెట్రో స్టేషన్లు, ప్రధాన జంక్షన్ల వద్ద ప్రత్యేక పికప్--డ్రాప్ పాయింట్లు, ఫీడర్ ఆటో స్టాండ్ల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను గుర్తించడం.పోలీస్, ట్రాఫిక్ నిర్వహణ: ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలు, ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రదేశాలు,పాదచారుల క్రాసింగ్‌లు, సైన్‌బోర్డులు, బారికేడింగ్, ట్రాఫిక్ నియంత్రణ అవసరాలను సమీక్షించడం.పాఠశాల రవాణా,పీక్ అవర్ మొబిలిటీ: పాఠశాల బస్సులు,వ్యాన్ల రాకపోకలు,పీక్ అవర్స్‌లో

# ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో విమాన ఇంజిన్ నిర్వహణ సేవలను విస్తరించేందుకు జీఎంఆర్ ఏరో టెక్నిక్, స్టాండర్డ్ ఏరో భాగస్వామ్యం

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** భారతదేశంలోని ప్రముఖ విమానాల నిర్వహణ, మరమ్మతు మరియు సమగ్ర పరిశీలన సేవల సంస్థ జీఎంఆర్ ఏరో టెక్నిక్ ప్రపంచంలోని ప్రముఖ స్వతంత్ర ఏరోస్పేస్ ఇంజిన్ అనంతర మార్కెట్ మరియు విమాన నిర్వహణ, మరమ్మతు, సమగ్ర పరిశీలన సేవల సంస్థల్లో ఒకటైన స్టాండర్డ్ ఏరోతో ఒక ఒప్పందంపై సంతకం చేసింది. ఈ భాగస్వామ్యం ద్వారా ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో విమానంలోనే ఇంజిన్ నిర్వహణ మరియు సాంకేతిక సహాయ సేవలను అందించే అధీకృత సేవా కేంద్రంగా జీఎంఆర్ ఏరో టెక్నిక్‌ను ఏర్పాటు చేసే దిశగా కీలక ముందడుగు పడింది. ఈ భాగస్వామ్యం ద్వారా ఇంజిన్ అనంతర మార్కెట్ సేవల్లో స్టాండర్డ్ ఏరోకు ఉన్న విస్తృత నైపుణ్యం, జీఎంఆర్ ఏరో టెక్నిక్ అభివృద్ధి చేస్తున్న విమాన నిర్వహణ, మరమ్మతు మరియు సమగ్ర పరిశీలన సామర్థ్యాలు, అలాగే భారతదేశంలోని దాని వ్యూహాత్మక స్థానం ఒకటిగా కలవనున్నాయి. ప్రతిపాదిత సేవా కేంద్రం ద్వారా ఆసియా-పసిఫిక్ ప్రాంతంలోని విమానయాన సంస్థలు మరియు విమాన ఆపరేటర్లకు ప్రత్యేక విమాన ఇంజిన్ నిర్వహణ, సాంకేతిక సహాయ సేవలను అందించనున్నారు. తద్వారా విమానాలు సేవలకు దూరంగా ఉండే సమయాన్ని తగ్గించడంతో పాటు, కార్యకలాపాల సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

**జీఎంఆర్ ఏరో టెక్నిక్ అధ్యక్షుడు అశోక్ గోపీనాథ్ మాట్లాడుతూ**

ఆసియా-పసిఫిక్ ప్రాంతానికి అధునాతన ఇంజిన్ సహాయ సామర్థ్యాలను అభివృద్ధి చేసే దిశగా జీఎంఆర్ ఏరో టెక్నిక్ ప్రయాణంలో స్టాండర్డ్ ఏరోతో మా భాగస్వామ్యం ఒక



ముఖ్యమైన మైలురాయి. ఇంజిన్ అనంతర మార్కెట్ సేవల్లో స్టాండర్డ్ ఏరోకు ఉన్న ప్రపంచస్థాయి నైపుణ్యాన్ని మా మౌలిక సదుపాయాలు మరియు ప్రాంతీయ ఉనికితో కలపడం ద్వారా విమానయాన సంస్థలు మరియు ఆపరేటర్లకు మరింత విలువను అందించే వేగవంతమైన విమాన ఇంజిన్ నిర్వహణ సహాయ సేవల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ భాగస్వామ్యం విమాన నిర్వహణ, మరమ్మతు మరియు సమగ్ర పరిశీలనతో పాటు ప్రత్యేక విమానయాన సేవలకు భారతదేశాన్ని ప్రముఖ కేంద్రంగా నిలపాలన్న మా దృష్టిని మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు.

ఈ ప్రకటనపై స్టాండర్డ్ ఏరో తరపున స్పందిస్తూ ప్రపంచ విక్రయాల సీనియర్ ఉపాధ్యక్షురాలు రెబెక్కా లేన్ మాట్లాడుతూ జీఎంఆర్ ఏరో టెక్నిక్‌తో ఈ కొత్త భాగస్వామ్యం ద్వారా భారతదేశంలోని ఆపరేటర్లకు మేము ఇప్పటికే అందిస్తున్న సహాయ సేవలను మరింత బలోపేతం చేయడం పట్ల స్టాండర్డ్ ఏరో సంతోషంగా ఉంది. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వాణిజ్య విమానయాన మార్కెట్లలో భారత్ ఒకటి అన్నారు. దేశం నిర్దేశించుకున్న ప్రతిష్టాత్మక ప్రాంతీయ అనుసంధాన లక్ష్యాలను సాధించేందుకు దేశవ్యాప్తంగా ఉన్న ఆపరేటర్లకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు స్టాండర్డ్ ఏరో కట్టుబడి ఉంది. ఇండోనేషియాలోని జీఎంఎఫ్ ఏరోఏషియాతో గతంలో ప్రకటించిన భాగస్వామ్యానికి ఏడాది కూడా పూర్తికాకముందే జీఎంఆర్ ఏరో టెక్నిక్‌తో ఈ కొత్త భాగస్వామ్యం ఏర్పడటం, ప్రపంచస్థాయిలో స్థానిక సహాయ సేవలను అందించేందుకు స్టాండర్డ్ ఏరోకున్న నిబద్ధతను మరింత స్పష్టంగా తెలియజేస్తోంది అన్నారు.

# జేఎన్‌టీయూ--మియాపూర్--రైదుర్గ్ మెట్రో కారిడార్‌లో ట్రాఫిక్ మొబిలిటీ

### లాస్ట్-మైల్ కనెక్టివిటీపై సమీక్ష

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** జేఎన్‌టీయూ--మియాపూర్--రైదుర్గ్ మెట్రో కారిడార్‌లో ట్రాఫిక్ మొబిలిటీ,లాస్ట్-మైల్ కనెక్టివిటీ అంశాలపై సీఎంసీ ప్రధాన కార్యాలయంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎంసీ కమిషనర్,ఆర్టీసీ ఎండీ, సైబరాబాద్ పోలీస్ కమిషనర్, సైబరాబాద్ జాయింట్ పోలీస్ కమిషనర్ (ట్రాఫిక్), సైబరాబాద్ జోనల్ కమిషనర్లు,వివిధ శాఖల అధిపతులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రతిపాదిత ట్రాఫిక్ మొబిలిటీ ఆ లాస్ట్-మైల్ కనెక్టివిటీ స్టడీపై సమీక్ష నిర్వహించారు.మెట్రో స్టేషన్ల నుంచి ప్రయాణికులు, పాదచారులు, విద్యార్థులు తమ గమ్యస్థానాలకు సురక్షితంగా, సౌకర్యవంతంగా చేరుకునేలా కారిడార్‌లో సమగ్ర మొబిలిటీ వ్యవస్థను అభివృద్ధి చేయడంపై ప్రధానంగా చర్చించారు .ప్రతిపాదిత అధ్యయనంలో కింది అంశాలను పరిశీలించనున్నారు .నిరంతర ఫుట్‌పాత్ కనెక్టివిటీ: సుమారు 8.5 కి.మీ. కారిడార్లో ఫుట్‌పాత్‌లకు సంబంధించిన మిస్సింగ్ లింకులు, పాదచారుల క్రాసింగ్‌లు, ఆక్రమణలు, సురక్షితం కాని ప్రాంతాలను గుర్తించి అవసరమైన మెరుగుదలలను పరిశీలించడం.ఆటో రిక్షా, ఫీడర్ కనెక్టివిటీ: మెట్రో స్టేషన్లు, ప్రధాన జంక్షన్ల వద్ద ప్రత్యేక పికప్--డ్రాప్ పాయింట్లు, ఫీడర్









ఆటో స్టాండ్ల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను గుర్తించడం.పోలీస్, ట్రాఫిక్ నిర్వహణ: ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలు, ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రదేశాలు,పాదచారుల క్రాసింగ్‌లు, సైన్‌బోర్డులు, బారికేడింగ్, ట్రాఫిక్ నియంత్రణ అవసరాలను సమీక్షించడం.పాఠశాల రవాణా,పీక్ అవర్ మొబిలిటీ: పాఠశాల బస్సులు,వ్యాన్ల రాకపోకలు,పీక్ అవర్స్‌లో తల్లిదండ్రుల వాహనాల కారణంగా ఏర్పడే ట్రాఫిక్ రద్దీని పరిశీలించడం.స్కూల్ చైల్డ్ కార్-పూలింగ్ ప్రధాన రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పాఠశాలలకు సమీపంలో ప్రత్యేక పికప్--డ్రాప్ ప్రాంతాలను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించడం.మెట్రో ఫీడర్, లాస్ట్-మైల్ నెట్‌వర్క్ నడక, సైక్లింగ్, ఫీడర్ ఆటోలు/ఈ ఆటోలు,పాఠశాలలు, కార్యాలయాలు,నివాస ప్రాంతాలు మరియు వాణిజ్య ప్రాంతాలను అనుసంధానించే సమగ్ర లాస్ట్-మైల్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడం.ఈ అధ్యయనం మెట్రో స్టేషన్ల నుంచి చివరి గమ్యస్థానం వరకు మొత్తం కారిడార్‌ను సమగ్రంగా పరిశీలిస్తూ, ప్రయాణికులు, పాదచారులు, విద్యార్థులకు ఉపయోగపడే ఆచరణాత్మక మొబిలిటీ మెరుగుదలలను గుర్తించనుంది.జేఎన్‌టీయూ--మియాపూర్--రైదుర్గ్ కారిడార్‌లో మెట్రో స్టేషన్లకు మెరుగైన అనుసంధానం, పాదచారులకు సురక్షితమైన మార్గాలు, ప్రజా రవాణా సమన్వయం, ట్రాఫిక్ నిర్వహణ,లాస్ట్-మైల్ కనెక్టివిటీని బలోపేతం చేసే దిశగా ఈ అధ్యయనం కీలకంగా ఉండనుంది.

# భక్తిమార్గంలో యువత ఆదర్శంగా నిలవాలి

**కైలాస్‌హిల్స్‌లో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు**
**భారీగా పాల్గొన్న భక్తులు**
**దాదాపు వెయ్యి మందికి పైగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారని**
**స్పష్టం చేసిన వినాయక మండప నిర్వాహకులు**

**కుత్బుల్లాపూర్: సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి** యువత భక్తిమార్గంలో పయనిస్తూ తెలుగు సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడేందుకు కృషి చేయాలని కైలాస్‌హిల్స్ కాలనీ పెద్దలు పిలుపునిచ్చారు. కైలాస్‌హిల్స్ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపకులు వాసన సాయి తేజ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వాసాల సాయితేజ ఆధ్వర్యంలో గత తొమ్మిదేళ్లుగా కైలాస్‌హిల్స్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. తొమ్మిదో సంవత్సరం ఉత్సవాల్లో భాగంగా విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో దాదాపు వెయ్యి మందికి అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాలనీ పెద్దలు మాట్లాడుతూ చిన్న వయసులోనే భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్న సాయితేజ, ఆయన బృందాన్ని శ్రావణ్ కుమార్ వాసాల కార్తీక్ తేజ్ ప్రవీణ్ రెడ్డి రాకేష్ నవీన్ చిన్న రోహిత్ సాయి ప్రసాద్ సాయి చోటు మనీ పండు .అభినందించారు. యువత భక్తిమార్గంలో ముందుకు సాగడంతో పాటు మన సంప్రదాయాలు, సంస్కృతిని భావితరాలకు అందించేలా కృషి చేయాలని కోరారు. యువతను సన్మార్గంలో నడిపించేందుకు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.

కైలాష్ హిల్స్ కాలనీ మాజీ అధ్యక్షుడు యాదయ్య మాట్లాడుతూ యువతకు భక్తి, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. సాయి తేజ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన పెద్దలకు తోటి మిత్రులకు ఇక్కడికి విచ్చేసిన సీనియర్ జర్నలిస్టులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, కాలనీవాసులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.



# ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరే లక్ష్యం

### నీటిని పొదుపుగా వినియోగించాలి
### సర్పంచ్ జుట్టు రామస్వామి
### హర్ ఘర్ జల్--జల్ అర్పణ్ దివస్‌లో విద్యార్థులకు అవగాహన





**చేవెళ్ల సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించడంతోపాటు నీటి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అంతారం గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి అన్నారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో హర్ ఘర్ జల్--జల్ అర్పణ్ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డిఈ హారిక, ఏఈ మనీషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తాగునీటి ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న నీటితోపాటు బోర్‌వెల్, మినరల్ వాటర్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. నీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ.. నీటి వనరుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలి. ఇంటి వద్ద నీటి లీకేజీలను వెంటనే అరికట్టాలి. వర్షపు నీటిని సంరక్షించాలి. భవిష్యత్ తరాలకు నీటి కొరత రాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి అని సర్పంచ్ సూచించారు. స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉంటేనే ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని, గ్రామ అభివృద్ధికి కూడా ఇది ఎంతో కీలకమని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు నీటి సంరక్షణపై అవగాహన పెంచుకుని, తమ కుటుంబ సభ్యులకు కూడా ఈ విషయాలను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ కావలి వెంకటేష్ బాబు వార్డు సభ్యులు బాలకృష్ణ జుట్టు సుధాకర్ జుట్టు జయమ్మ, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సూర్యనగర్‌లో భక్తి సందడి.. ప్రజా భద్రతపై అవగాహన

### గణేష్ పూజతో పాటు డ్రగ్స్, సైబర్ మోసాలపై పోలీసుల హెచ్చరిక



**అల్వాల్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** సూర్యనగర్ కాలనీలో భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎ.హెచ్.ఓ. సుజాత, ఎస్.ఐ. రాఘవేంద్ర రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్థానిక ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, దొంగతనాలు, మనీ స్కామ్‌లు, సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు. అనుమానాస్పద కార్యకలాపాలు లేదా మోసాలకు సంబంధించిన ఘటనలు గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాచర్ల శ్రీనివాస్, ఉదయ్ ప్రకాష్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు. భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు జగదీష్, భూపతి రెడ్డి, రవీందర్, నవీన్, సంతోష్, మనోజ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.భక్తి కార్యక్రమంతో పాటు ప్రజా భద్రత, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించేలా కార్యక్రమాన్ని నిర్వహించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# ఉద్యమకారుల హామీల అమలుకు రిలే నిరాహార దీక్షలు

### అల్వాల్‌లో 7వ రోజుకు చేరుకున్న తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ దీక్షలు

**అల్వాల్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ అల్వాల్ సర్కిల్ తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం 7వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఉద్యమకారులు తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. 7వ రోజు రిలే నిరాహార దీక్షలో పుట్నాల కృష్ణ, సత్తయ్య కూర్చున్నారు. ఈ దీక్షకు ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ మరియు సీనియర్ జర్నలిస్టు శ్రీరాములు పాల్గొని ఉద్యమకారులకు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో పటోళ్ల సురేందర్ రెడ్డి, ఏ.డి. దయాకర్, ఢిల్లీ పరమేష్, మల్లేష్, నగేష్, సంగమేశ్వర్, రమేష్ తదితరులు పాల్గొని దీక్షకు మద్దతు తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని జేఏసీ ప్రతినిధులు తెలిపారు.



# హబ్సిగూడ స్ట్రీట్ నంబర్ 1 శ్రీ వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమశీ

ముఖ్యఅతిథిగా హబ్సిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రవణ్ రెడ్డి




**ఉప్పల్,సెప్టెంబర్,23 ప్రజా జ్యోతి :** హబ్సిగూడ స్ట్రీట్ నంబర్ 1 సాయిబాబా టెంపుల్ శ్రీ వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం, ఉత్సవ కమిటీ ఆర్గనైజర్ నానాపురం శివరాజ్ మాదిగ ఆయనకు శాలువా కప్పి ఆహ్వానించారు. అనంతరం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు స్వయంగా అన్నదాన వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గన్నారం విజయ్ కుమార్, రామాలయం ఛైర్మన్ చింతల బాబూరావ్, జావేద్, వంగూరి నర్సింగ్ రావు, చింతల లక్ష్మీ నారాయణ, కమిటీ సభ్యులు గుంటి సాయి కుమార్, రాజ్ కుమార్ (టింకు), యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసు నాయక్, సుమన్ నాయక్, వినోద్ కుమార్, శరత్ తరుణ్ రాజ్, రాకేష్, మురళి, సాయి కిరణ్, ఆశిష్ వర్ధన్ (పింటు), సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు మణికొండ క్రీడాకారిణి భావన



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** హిందుస్తాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ బాలనగర్ వారి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 18 నుండి 23 వరకు జరిగిన బాల్ బ్యాడ్మింటన్ శిక్షణా శిబిరంలో తుది వరకూ విశేష ప్రతిభ కనబరిచిన మణికొండ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి కుమారి భావన ఆట అద్భుతంగా ఉందని ప్రేక్షకులు అబినందనలు తెలిపారు. జాతీయ స్థాయి మహిళా బాల్ బ్యాడ్మింటన్ తుది జట్టును ఆల్ ఇండియా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన సలహాదారుడు శ్రీనివాస్ రావు సమక్షంలో ప్రకటించడం, మణికొండ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి భావన తన స్థానాన్ని నిలబెట్టుకోవడం జరిగినధని మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ చీఫ్ పాట్రన్ నవీన్ కుమార్, సలహాదారు అందె లక్ష్మణ రావు, ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాస రావు, సభ్యులు హరినాథ్ రెడ్డి, సాయిరామ్, వినయ్, శాస్త్రి, రాంరెడ్డి, టి.శ్రీనివాస రావు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి రమణ మార్గదర్శనంలో మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ క్రీడాకారులు ముందుకు సాగుతున్నరని అందుకు గాను స్థానికు లంధరు రమణకు అభినందనలు తెలపడం జరిగింది. భావన గతంలో జాతీయ స్థాయి ఆటలో పాల్గొని స్టార్ ఆఫ్ ఇండియా అవార్డు సాధించడం గమనార్హం. భావన తండ్రి అయిన సీతారామయ్య కూడా జాతీయ స్థాయి క్రీడాకారుడు అవడం ప్రత్యేక ఆకర్షణ. ఎన్నిక కాబడిన మహిళా జట్టు 24 నుండి 28 వరకు శ్రీ కాళహస్తి లో జరిగే 72 వ జాతీయ స్థాయి పోటీలలో తెలంగాణ టీమ్ తరఫున పాల్గొనడం జరుగుతుందని భావన తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ తనకు ఎంతో ప్రోత్సాహం అందించిన మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.ఐ

# భక్తిశ్రద్ధలతో శ్రావణ నక్షత్ర మాస కల్యాణం

మాస కల్యాణోత్సవంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు.



**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 23,(ప్రజా జ్యోతి):** శ్రావణ నక్షత్రం సందర్భంగా బోయిన్‌పల్లి న్యూ సిటీ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారి మాస కల్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రావణ నక్షత్రం శ్రీ వెంకటేశ్వర స్వామివారి జన్మ నక్షత్రం కావడంతో ఈ రోజున నిర్వహించే ప్రత్యేక పూజలు, కల్యాణోత్సవాలకు వైష్ణవ సంప్రదాయంలో విశేష ప్రాధాన్యత ఉంది.ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు ఫణికుమార్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి కల్యాణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయం గోవింద నామస్మరణతో మార్మోగింది.స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు నవీన్ రెడ్డి, కవిత, వర్షిత్, సుచిత్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుమంత్ రెడ్డి, జగన్నాథం, సాంబశివరావు, నర్సింహ, శ్రీధర్ స్వామి, పవన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీకగా వినాయక పూజలు

ప్రత్యేక పూజలు చేసిన మహ్మద్ జాహెద్
భక్తులకు అన్నప్రసాద వితరణ



**చేవెళ్ల, సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి):** మత సామరస్యం, సోదర భావానికి ప్రతీకగా చేవెళ్లలో వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. అన్ని మతాల ప్రజలు పరస్పరం గౌరవించుకుంటూ పండుగలను కలసిమెలసి జరుపుకోవడం అభినందనీయమని బీఆర్ఎస్ చేవెళ్ల మండల మైనార్టీ నాయకుడు మహ్మద్ జాహెద్ అన్నారు. ఇబ్రహీంపల్లి వార్డులో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా జాహెద్ మాట్లాడుతూ.. మత సామరస్యం, సోదరభావం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, భక్తులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కార్-టీ సెల్ థెరపీతో లింఫోమా బాధితురాలికి కొత్త ఆశ



**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** కీమోథెరపీ పూర్తయిన రెండు నెలల్లోనే లింఫోమా తిరగబెట్టిన 50 ఏళ్ల మహిళకు బంజారాహిల్స్ కేర్ హాస్పిటల్స్‌లో కార్-టీ సెల్ థెరపీ అందించారు. డిఫ్యూస్ లార్జ్ బీ-సెల్ లింఫోమాతో బాధపడుతున్న ఆమెకు డా.సాద్విక్ రఘురామ్ వై, డైరెక్టర్-మెడికల్ ఆంకాలజీ, హీమటో-ఆంకాలజీ నేతృత్వంలోని వైద్య బృందం చికిత్స అందించగా, ప్రస్తుతం సానుకూల స్పందన కనిపిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. రోగి రక్తంలోని టీ-కణాలను సేకరించి జన్యుపరంగా మార్పులు చేసి తిరిగి శరీరంలోకి ప్రవేశపెట్టారు. చికిత్స అనంతరం సైటోకైన్ రిలీజ్ సిండ్రోమ్, నాడీ సంబంధిత దుష్ప్రభావాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం స్థిరంగా ఉందని తెలిపారు. కేర్ హాస్పిటల్స్, బంజారాహిల్స్ జెడ్‌సీఓఓ అభినవ్ జోషి మాట్లాడుతూ క్లిష్టమైన క్యాన్సర్లకు అత్యాధునిక చికిత్సలను అందుబాటులోకి తీసుకురావడంలో ఇది కీలక ముందడుగని పేర్కొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ సారథికి సన్మానం

భీమ్ భరత్ దంపతుల అభినందనలు.. శాలువాతో సత్కారం



**చేవెళ్ల సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి):** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా నూతనంగా నియమితులైన చిగిరింత పారిజాత నరసింహారెడ్డిని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామేన భీమ్ భరత్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్‌భరత్ దంపతులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం భీమ్ భరత్ దంపతుల నివాసానికి వచ్చిన పారిజాత నరసింహారెడ్డికి వారు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, మండల, మున్సిపల్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# గాలి ద్వారా వ్యాపించే ఇన్ఫెక్షన్లపై రాష్ట్ర స్థాయి సదస్సు



**మేడ్చల్, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** గాలి ద్వారా వ్యాపించే అంటువ్యాధులు, వాటి కారణంగా సంభవించే మహమ్మారులను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎలా ఎదుర్కోవచ్చనే అంశంపై మేడ్చల్ ఘన్‌పూర్‌లోని మెడిసిటి వైద్య విజ్ఞాన సంస్థలో ఒకరోజు రాష్ట్ర స్థాయి నిరంతర వైద్య విద్యా సదస్సు నిర్వహించారు. సదస్సును ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణుడు, లోటస్ చిల్డ్రన్స్ ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ వి.ఎస్.వి. ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కె. శివరామకృష్ణ, మెడిసిటి ఆసుపత్రుల సమూహం ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఐనిష్ మర్చంట్, డాక్టర్ గీత, డాక్టర్ మల్లికార్జున రెడ్డి, డాక్టర్ దేవేంద్ర సింగ్ నేగి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య రంగంలో నూతన పరిజ్ఞానం, చికిత్సా విధానాలపై వైద్యులు ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని ప్రొఫెసర్ కె. శివరామకృష్ణ తెలిపారు. కరోనా మహమ్మారి అనంతరం చిన్నారుల్లో శ్వాస సంబంధిత సమస్యలు పెరిగాయని డాక్టర్ వి.ఎస్.వి. ప్రసాద్ పేర్కొన్నారు. గాలి ద్వారా వ్యాపించే అంటువ్యాధులను సకాలంలో గుర్తించడం, నియంత్రించడం, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానాలపై సదస్సులో విస్తృతంగా చర్చించారు. ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ విజయకుమార్, డాక్టర్ విజయ్ వి. యెల్దండి తదితరులు వివిధ అంశాలపై ప్రసంగించారు. మహమ్మారి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానాలపై వైద్యులు, వైద్య విద్యార్థులకు ప్రత్యక్ష శిక్షణ ఇచ్చారు. అనంతరం పాల్గొన్న వారికి ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు, అధ్యాపకులు, వైద్య, నర్సింగ్, భౌతిక చికిత్స, ప్రజారోగ్య విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం.. పచ్చదనం పెంచుదాం

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత
కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్



**చేవెళ్ల, సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి):** మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో.. వాటిని కాపాడటం అంతకంటే ముఖ్యమని 14వ వార్డు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని సూచించారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ స్కూల్ ప్రాంగణంలో బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని కోరారు. పాఠశాల ఆవరణలో పచ్చదనం పెరిగితే విద్యార్థులకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందిస్తూ సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించిన గజ్జి భాస్కర్ యాదవ్



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి)** లెక్చరర్స్ కాలనీ డివిజన్ ప్రగతి కాలనీ పేజ్ 2 లో వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద కాలనీ అధ్యక్షులు ఎన్.వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యాదవ కుర్మ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జి భాస్కర్ యాదవ్ విచ్చేసి గణపయ్య విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కాలనీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ తో కలిసి భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రగతి కాలనీ భక్తులే కాకుండా పరిసర ప్రాంతాల కాలనీల నుండి మహిళలు భారీ సంఖ్యలో విచ్చేసి గణపయ్యను దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విచ్చేసే భక్తుల కోసం ఎలాంటి అసౌకర్యాల ఏర్పడకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని, సుమారు 1000 మంది భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఓబుల్ రెడ్డి, మురళీధర్ ముదిరాజ్, మహేష్,బిక్షం, హరిబాబు,గండి,సోను, ప్రభాకర్ గౌడ్,నర్సిరెడ్డి, శ్రీరాములు,రామలింగం, సాయి,వీర,భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈనెల 24న ఘనపయ్య నిమజ్జన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, అన్నదాన కార్యక్రమానికి విచ్చేసి స్వామివారి ఆశీస్సులు అందుకున్న భక్తులందరికీ కాలనీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# తెలంగాణను ప్రపంచ ఏఐ హబ్‌గా తీర్చిదిద్దేందుకు పనిచేయాలి

తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఐఏఎస్




**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి) :** తెలంగాణను ప్రపంచ ఏఐ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం, పరిశ్రమలు కలిసి పనిచేయాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఐఏఎస్ పిలుపునిచ్చారు. సీఐఐ తెలంగాణ ఆధ్వర్యంలో 'ప్రపంచానికి తెలంగాణ : గ్లోబల్ ఏఐ, జీసీసీ పరివర్తన' ఇతివృత్తంతో హైదరాబాద్‌లో ఏఐ సమ్మిట్-2026 నిర్వహించారు. ఏఐ ఉత్పత్తులు, ఐపీ, జీసీసీలు, డేటా సెంటర్లు, జీపీయూ మౌలిక సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి, బాధ్యతాయుత ఏఐపై చర్చించారు. ఇక్కడే నిర్మించండి.. ఇక్కడే సృష్టించండి.. ఇక్కడే పెట్టుబడి పెట్టండి' అని సంజయ్ జాజు పరిశ్రమలకు పిలుపునిచ్చారు. అనుదీప్ దురిశెట్టి ఐఏఎస్, ఎం.గౌతమ్ రెడ్డి, ఎం.వి.రెడ్డి, సంజీవ్ దేశ్‌పాండే, నీలోత్పల్ కుమార్ దత్తా, రాజన్ నవానీ, గౌరవ్ మహేశ్వరి తదితరులు ఏఐ ఆవిష్కరణలు, సురక్షిత మౌలిక సదుపాయాలు, స్టార్టప్‌లు, జీసీసీలు, పరిశ్రమ-ప్రభుత్వ సహకారంపై తమ అభిప్రాయాలు వెల్లడించారు.

# బొల్లారంలో గణేష్ ఉత్సవాల సందడి.. ప్రత్యేక పూజల్లో రాజ్ జితేందర్ నాథ్



**అల్వాల్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** బొల్లారం ప్రాంతంలోని ప్రముఖ, పురాతన బొజ్జ గణపతి ఆలయంలో మాజీ కార్పొరేటర్, మచబొల్లారం డివిజన్ ఇన్‌చార్జ్ రాజ్ జితేందర్ నాథ్ ప్రత్యేక పూజల్లో పాల్గొని గణనాథుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా అల్వాల్ డీసీ భోగేశ్వర్లు, డీఈ మహేష్, డీఈ (ఎస్‌డబ్ల్యూఎం) సందీప్ తదితర అధికారులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బొల్లారం కా రాజా గణపతి మండపాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దైవ ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, నాయకులు, కార్యకర్తలు అధికారులు మరియు అతిథులను ఘనంగా సన్మానించారు.తదుపరి డివిజన్ పరిధిలోని వివిధ గణేష్ మండపాలను రాజ్ జితేందర్ నాథ్ సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి,శ్రీశైలం యాదవ్, రాము, ఆకుల రామ్, ఆకుల మురళి, పి. సర్వేష్ యాదవ్, తదితరులు పాల్గొని భక్తిశ్రద్ధలతో గణనాథుడిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు.గణేష్ ఉత్సవాలు ప్రజల్లో భక్తి, ఐక్యతను పెంపొందించడంతో పాటు ఆధ్యాత్మిక

# అనధికార నిర్మాణాలపై కఠిన చర్యలు చేపట్టాలి

ప్రజా భద్రతకు ఆటంకం కలిగించే నిర్మాణాలపై క్షేత్రస్థాయిలో తనిఖీలు టౌన్ ప్లానింగ్ అధికారులతో కమిషనర్ సమీక్ష





**ఉప్పల్,సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి:** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అనుమతులకు విరుద్ధంగా కొనసాగుతున్న నిర్మాణాలు, ప్రజా భద్రతకు లేదా రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్న నిర్మాణాలపై తీసుకుంటున్న చర్యలను మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి, ఐఏఎస్ టౌన్ ప్లానింగ్ అధికారులతో ఎం ఎం సి ప్రధాన కార్యాలయం లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలో గుర్తించిన అనధికార నిర్మాణాల సంఖ్య, ఇప్పటివరకు జారీ చేసిన నోటీసులు, చేపట్టిన తొలగింపు చర్యలు, పూర్తయిన డెమాలిషన్ల వివరాలను కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న, రహదారులు, ప్రజా స్థలాలు లేదా భద్రతకు ఆటంకం కలిగించే నిర్మాణాలను ప్రత్యేకంగా గుర్తించి, నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**స్టిల్ట్/సెల్లార్ పార్కింగ్ దుర్వినియోగంపై ప్రత్యేక దృష్టి**

భవన నిర్మాణ అనుమతుల్లో పార్కింగ్ కోసం కేటాయించిన సెల్లార్ లేదా స్టిల్ట్ ప్రాంతాలను అనుమతులకు విరుద్ధంగా వాణిజ్య లేదా నివాస అవసరాలకు వినియోగిస్తున్న నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ ఆదేశించారు.పార్కింగ్ కోసం అనుమతి పొందిన ప్రాంతాల్లో గదులు, దుకాణాలు, కార్యాలయాలు లేదా ఇతర వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తున్నారా అనే అంశాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. మంజూరైన భవన ప్రణాళికకు అనుగుణంగా వినియోగం జరుగుతోందా లేదా అన్నది ప్రతి సందర్భంలోనూ అధికారులు నిర్ధారించాలని పేర్కొన్నారు.

**గ్రౌండ్ లెవల్ తనిఖీలకు ఆదేశం**

ప్రతి ఏసీపీ పరిధిలోని అనుమతులు, నిర్మాణాల వినియోగాన్ని క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించాలని కమిషనర్ ఆదేశించారు. అనుమతులు, మంజూరైన ప్లాన్ కు అనుగుణంగా నిర్మాణం లేదా వినియోగం లేనట్లు గుర్తించిన సందర్భాల్లో, సంబంధిత నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు.అనధికార నిర్మాణాలపై చర్యలు తీసుకునే ముందు సంబంధిత రికార్డులు, అనుమతులు చట్టపరమైన అంశాలను పూర్తిగా పరిశీలించి, నిబంధనల పరిధిలో ఉన్న నిర్మాణాలకు మాత్రమే మినహాయింపు ఉండేలా,అనుమతులు లేని లేదా ఉల్లంఘనలకు పాల్పడిన నిర్మాణాలపై చర్యలు తీసుకునే విధంగా ప్రక్రియను పకడ్బందీ గా నిర్వహించాలని సూచించారు.

**లీగల్ సెల్‌తో సమన్వయం**

అనధికార నిర్మాణాలకు సంబంధించిన కేసుల్లో చట్టపరమైన అంశాలను పరిశీలిస్తూ, అవసరమైన సందర్భాల్లో లీగల్ సెల్‌తో సమన్వయం చేసుకుని తదుపరి చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు. నోటీసులు జారీ చేసిన కేసులపై తదుపరి పురోగతి, పెండింగ్ అంశాలు మరియు ఇప్పటికే చేపట్టిన డెమాలిషన్ చర్యలను నిరంతరం సమీక్షించాలని ఆదేశించారు. ప్రజా భద్రతకు ముప్పు కలిగించే విధంగా రహదారులు లేదా ప్రజా వినియోగ ప్రాంతాలకు ఆటంకం కలిగించేలా నిర్మాణాలు చేపట్టకుండా ముందస్తు పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని తెలిపారు.మంజూరైన భవన ప్రణాళికల అమలు, పార్కింగ్ స్థలాల పరిరక్షణ, ప్రజా భద్రత మరియు క్రమబద్ధమైన పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ అనధికార నిర్మాణాలపై క్షేత్రస్థాయి తనిఖీలు, నోటీసులు నిబంధనల ప్రకారం ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు కొనసాగించాలని కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమయం లో కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి తో పాటు చీఫ్ సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, అడిషనల్ చీఫ్ సిటీ ప్లానర్ రంజిత్ కుమార్, సీపీలు కృష్ణమోహన్ శ్రీనివాస్ యాదవ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ నరేష్ తదితర అధికారులు పాల్గొన్నారు

# నిధులతో రామంతాపూర్ చిన్న చెరువులో సుందరీకరణ పనులు.

అభివృద్ధి పనులను చేపట్టాలని హైడ్రా కమిషనర్ ఆదేశం

ఫలించిన పరమేశ్వర్ రెడ్డి కృషి ఫలితం,

**ఉప్పల్,సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి:** రామంతాపూర్ లోని చిన్న చెరువులోనూ అభివృద్ధి, సుందరీకరణ పనుల విషయంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కృషి ఫలించింది. చిన్న చెరువులో అభివృద్ధి , సుందరీకరణ పనులు తక్షణమే ప్రారంభం కానున్నాయి. పరమేశ్వర్ రెడ్డి రామంతాపూర్ కు చెందిన గంగపుత్ర సంఘం ప్రతినిధుల తో కలిసి హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను బుధవారం కలిశారు. గతంలో రామంతాపూర్ చిన్న చెరువు అభివృద్ధికి సరిపడ నిధులను కేటాయించకపోవడం, ఇతర సాంకేతిక కారణాలతో అభివృద్ధి, సుందరీకరణ పనులను చేపట్టలేదని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు. గతం లో ఎదురైనా ఇబ్బందులు మళ్లీ పునరావృతం కాకుండా ఉండేందుకు కావాల్సిన ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈసారి చెరువు అభివృద్ధికి, సుందరీకరణ పనులకు సరిపడా నిధులను మంజూరు చేయడంతో పాటు సకాలంలో పనులను కూడా చేపట్టాలేదని జెనపాక్ట్ నిధులతో అభివృద్ధి, సుందరీకరణ పనులు పరమేశ్వర్ రెడ్డి వినతిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ సానుకూలంగా స్పందించారు. వెంటనే హబ్సిగూడ లోని జెనపాక్ట్ నిర్వాహకులకు ఫోన్ చేశారు. సి ఎస్ ఆర్ నిధుల కింద తక్షణం రూ.2 కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. వారి నుంచి సానుకూల స్పందన రావడంతో చెరువులో సుందరీకరణ పనులను వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇవి మొదటి విడత నిధులేనని, పూర్తి స్థాయిలో అంచనా వేసి మిగతా నిధులను మంజూరు చేయనున్నట్లుగా రంగనాథ్ తెలిపారు. ఇదే కాకుండా పరమేశ్వర్ రెడ్డి కోరిక మేరకు గంగపుత్ర కులస్తులకు రామంతాపూర్ పెద్ద చెరువు వద్ద చేపల దుకాణాలు ఏర్పాటు చేసుకునేలా కూడా అవకాశం కల్పించనున్నట్లుగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు సందీప్,పూస సత్తన్న, గూడమణి భాస్కర్,



రఫిక్,అశోక్,జంపయ్య, అంజయ్య,,గంగయ్య,శివా శ్రీకాంత్ యాదవ్, భాస్కర్, బుల్లెట్ అశోక్, మతీన్,సాయి, సలీమ్, నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి పండుగ సందడి అంతా ఒక్కటే పేరు

వినాయక మండపాలు,పూజా కార్యక్రమాలు.అన్నదానాలు,

యువత సందడి.

నాయకుల కలయిక.

ప్రజల భాగస్వామ్యం.

ఎక్కడ చూసినా,

ఏ కార్యక్రమం చూసినా,

ఆ పేరు ప్రత్యేకంగా వినిపిస్తోంది,

మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్



ఉప్పల్ సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి :
పండుగ అంటే కేవలం వేడుక కాదు...
ప్రజలతో కలిసి ఉండే సందర్భం కూడా ....
ఆ సందడిలో ప్రజల మధ్య కనిపిస్తూ,వినాయక పూజా కార్యక్రమాల్లో పాల్గొంటూ మండపాల వద్దకు వెళ్లి నిర్వాహకులను కలుస్తూ,యువతి యువకులను ప్రోత్సహిస్తూ, నాయకులను, కార్యకర్తలను పలకరిస్తూ,
మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తనదైన ముద్ర వేస్తున్నారు. ఒక మండపం కాదు, ఒక కాలనీ కాదు. ఒక బస్తీ కాదు. ఎక్కడ చూసినా వారే. చూసిన ప్రతి చోటా,విన్న ప్రతి మాటలో.
మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పేరు చర్చకు వస్తోంది!

**వినాయకుడి పండుగ వేళ....**

స్థానిక రాజకీయ వర్గాల్లోనూ ఆసక్తిని రేకెత్తిస్తోంది.
చిల్కానగర్ , ఉప్పల్ మరియు బీరప్ప గడ్డ డివిజన్లో పలు మండపాలలో ప్రత్యేక పూజలో పాల్గొంటూ అన్నవితరణ కార్యక్రమంలో నిర్వాహకులతో మరియు ప్రజలతో భాగస్వాములు అవుతూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ ముందుకు సాగుతూ ఉన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు , కాలనీలా అసోసియేషన్ సభ్యులు, కాలనీ బస్తీ మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు.

# రాష్ట్ర స్థాయి సైన్స్ డ్రామా ఫెస్ట్‌లో హైదరాబాద్‌కు ద్వితీయ స్థానం

. జాతీయ స్థాయి పోటీలకు సెయింట్ పీటర్స్ స్కూల్ విద్యార్థుల అర్హత

**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** 'మానవాళి ప్రయోజనం కోసం సైన్స్ అండ్ టెక్నాలజీ' ఇతివృత్తంతో రాష్ట్ర స్థాయి సైన్స్ డ్రామా ఫెస్ట్‌ను బోయిన్‌పల్లి సీతారాంపురంలోని సెయింట్ పీటర్స్ హైస్కూల్‌లో బుధవారం నిర్వహించారు.రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని సామాజిక, శాస్త్రీయ అంశాలపై నాటకాలను ప్రదర్శించారు.కార్యక్రమానికి ఎస్సీఈఆర్టీ తెలంగాణ డైరెక్టర్ రమేష్ గాజర్ల ముఖ్య అతిథిగా హాజరయ్యారు.హైదరాబాద్ జిల్లా సైన్స్ అధికారి ధర్మేందర్ రావు న్యాయనిర్ణేతగా వ్యవహరించగా, సెయింట్ పీటర్స్ హైస్కూల్ కరస్పాండెంట్ అల్ఫోన్స్ రెడ్డితో కలిసి పోటీలను ప్రారంభించారు.విద్యార్థులు నీటి సంరక్షణ, సెల్‌ఫోన్‌ల అధిక వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు తదితర అంశాలపై నాటకాలను ప్రదర్శించారు.పోటీల్లో నిజామాబాద్ జిల్లాకు చెందిన విజయ హైస్కూల్ ప్రథమ బహుమతి సాధించగా, హైదరాబాద్ జిల్లాకు చెందిన సెయింట్ పీటర్స్ హైస్కూల్ ద్వితీయ బహుమతి (సిల్వర్ మెడల్) సాధించింది. దీంతో సెయింట్ పీటర్స్ విద్యార్థులు నవంబర్ 19, 20 తేదీల్లో బెంగళూరులో జరగనున్న జాతీయ స్థాయి సైన్స్ డ్రామా పోటీలకు అర్హత సాధించారు. విజేతలకు అతిథులు బహుమతులు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా అల్ఫోన్స్ రెడ్డి మాట్లాడుతూ సైన్స్ డ్రామా పోటీలు విద్యార్థుల్లోని కళాత్మక, సృజనాత్మక ప్రతిభను వెలికితీయడంతో పాటు సమాజంలో ప్రాధాన్యత కలిగిన సామాజిక, శాస్త్రీయ సమస్యలపై అవగాహన కల్పించేందుకు దోహదపడతాయని తెలిపారు. రాష్ట్ర స్థాయి నుంచి ప్రాంతీయ స్థాయికి, అక్కడి నుంచి జాతీయ స్థాయికి పోటీలు కొనసాగుతాయని చెప్పారు. బెంగళూరులోని విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ అండ్ టెక్నలాజికల్ మ్యూజియంలో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియమ్స్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో వివిధ జిల్లాల పాఠశాలల ప్రిన్సిపాళ్లు సువర్ణ, అరుణరెడ్డి, సైన్స్ విభాగం అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా కళా జాతరను జయప్రదం చేయండి

: దరువు అంజన్న సలహాదారులు భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం.




**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి )** అరుణోదయ విప్లవ ప్రజా సాంస్కృతిక ఉద్యమం 52 ఏళ్ల ప్రస్థానంలో భాగంగా, 50 ఏళ్ల విమలక్క విప్లవ సాంస్కృతిక ఉద్యమ ప్రస్థానాన్ని ఎత్తిపడుతూ నిర్వహిస్తున్న 50 గంటల ప్రజా కళా జాతరను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా కళా జాతర కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను గాజుల రామారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, సెప్టెంబర్ 26, 27, 28 తేదీల్లో మూడు రోజులపాటు ఆర్ టీ సి కళ్యాణ మండపం హైదరాబాద్ లో జరిగే ప్రజా కళా జాతరలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, చర్చలు, సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విప్లవ ప్రజా సాంస్కృతిక ఉద్యమ ప్రస్థానాన్ని, ప్రజా కళలను, ప్రజల్లోకి తీసుకెళ్లే ఈ కార్యక్రమానికి ప్రజలు, కళాకారులు, మేధావులు, కార్మికులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై ప్రజా కళా జాతరను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఉద్యమ కళాకారుడు భాషా సాంస్కృతిక శాఖ సలహాదారుడు దరువు అంజన్న, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మల్సూర్, ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ రమేష్ పోతుల, సహాయ కార్యదర్శి కామ్రేడ్ రాకేష్, సౌమ్య, సంధ్య, శ్రీలత, అరుంధతి, మౌనిక తదితరులు పాల్గొన్నారు. ప్రజా కళా జాతరను జయప్రదం చేయండి --- ప్రజా సాంస్కృతిక ఉద్యమానికి మద్దతుగా నిలవండి.

# ఇనార్బిట్ మాల్ సైబరాబాద్‌లో 'మాచా ల్యాండ్'




**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి) :** మాచా, వెల్‌నెస్, ఫిట్‌నెస్, హెల్తీ ఫుడ్, అథ్లీజర్, మ్యూజిక్‌ను ఒకే వేదికపైకి తీసుకొచ్చే 'ది మాచా సోషల్ : మాచా ల్యాండ్' రెండు రోజుల లైఫ్‌స్టైల్ ఫెస్టివల్ సెప్టెంబర్ 26, 27 తేదీల్లో ఇనార్బిట్ మాల్ సైబరాబాద్‌లో జరగనుందని నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ మధ్యాహ్నం 12 నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో 'మాచా సమెలియర్ ఎక్స్‌పీరియన్స్', గైడెడ్ టేస్టింగ్స్, లైవ్ మాచా ప్రిపరేషన్, 'మాచా డిస్కవరీ యాక్టివిటీ షీట్', కప్ డిజైనింగ్, 'మాచా టోట్ బ్యాగ్ పెయింటింగ్' వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఫిట్‌నెస్, క్రియేటివ్ యాక్టివిటీస్, సంగీతంతో పాటు కుటుంబాలు, పిల్లలు, వెల్‌నెస్ ఔత్సాహికులను ఆకట్టుకునేలా ఫెస్టివల్‌ను రూపొందించినట్లు తెలిపారు.

# దూలపల్లిలో బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన మహిళా నాయకులు.. నర్సారెడ్డి భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నేతలు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దూలపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి శివకుమార్ గౌడ్ సారథ్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డి చేతుల మీదుగా బీజేపీ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ మహిళా మండల అధ్యక్షురాలు జి.స్వప్న, గడ్డం గాయత్రి, మమత, రాధా మరియు పలువురు కార్యకర్తలు నేడు మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రసన్న కుమార్, ఐ న్ టీ యూ సి అధ్యక్షులు ఇల్లేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ మండల్ వైస్ ప్రెసిడెంట్ శివాజీ, నాగరాజు, సాయి యాదవ్, ఓబీసీ సెల్ డివిజన్ అధ్యక్షులు రామ్ యాదవ్, తిరుపతిరావు, సి.హెచ్. నాగరాజు, ఎస్టీ సెల్ అధ్యక్షులు విజయ్ నాయక్, వెంకటేష్, నవీన్ కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ సర్కిల్‌లో కమిషనర్ క్షేత్రస్థాయి పర్యటన

### గణేష్ నిమజ్జన ఏర్పాట్లు, పారిశుధ్యం, ట్రాఫిక్, హరితహారం, మౌలిక వసతులపై సమగ్ర సమీక్ష



ఉప్పల్,సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి :దబోడుప్పల్ సర్కిల్ పరిధిలో ప్రజలకు మెరుగైన పౌర సదుపాయాలు కల్పించడంతో పాటు గణేష్ నిమజ్జన ఏర్పాట్లు, పారిశుధ్యం, ట్రాఫిక్ నిర్వహణ, హరితహారం, డ్రైనేజీ, లైటింగ్ తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసేందుకు మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పర్యటించి సంబంధిత అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా చెంగిచెర్ల బేబీ పాండ్‌ను సందర్శించి గణేష్ నిమజ్జనానికి చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టాయిలెట్లను నిరంతరం పరిశుభ్రంగా నిర్వహించడం, తాగునీటి సౌకర్యం కల్పించడం, అవసరమైన టెంట్‌లను ఏర్పాటు చేయడం వంటి ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు పారిశుధ్యం, ప్రజా సౌకర్యాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.

**చెంగిచెర్ల టీ-జంక్షన్ వద్ద ఫ్రీ లెఫ్ట్ సౌకర్యంపై సమీక్ష**

చెంగిచెర్ల టీ-జంక్షన్‌లోని ఫ్రీ లెఫ్ట్ ప్రాంతాన్ని కమిషనర్ పరిశీలించి, స్థానికులతో మాట్లాడి అక్కడి ట్రాఫిక్ సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలకు, వాహనదారులకు మరింత సౌకర్యవంతంగా ఫ్రీ లెఫ్ట్ అందుబాటులో ఉండేలా టీ జి ఐ ఐ సి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని రహదారి ఇరువైపులా అవసరమైన మార్పులు చేపట్టాలని అధికారులకు సూచించారు.

**స్వచ్ఛ ఆటోల పనితీరుపై ప్రత్యేక దృష్టి**

స్వచ్ఛ ఆటోల ద్వారా జరుగుతున్న ఇంటింటి చెత్త సేకరణను కమిషనర్ సమీక్షించారు. వాస్తవంగా చెత్తను సేకరించిన తర్వాత మాత్రమే స్కానింగ్ ప్రక్రియ చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రతి వార్డులో ప్రతిరోజూ ఇంటింటి చెత్త సేకరణ క్రమం తప్పకుండా జరిగేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు.

చెత్త సేకరణలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రతి వార్డుకు కేటాయించిన సిబ్బంది, వాహనాల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజలకు పరిశుభ్రమైన పరిసరాలు కల్పించడమే లక్ష్యంగా పారిశుధ్య కార్యక్రమాలను మరింత పటిష్టం చేయాలని సూచించారు.

**గ్రేవ్‌యార్డుల నిర్వహణపై చర్యలు**

బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని గ్రేవ్‌యార్డుల నిర్వహణను కూడా కమిషనర్ పరిశీలించారు. అర్బన్ బయోడైవర్సిటీ ( యు బి డి ), మెయింటెనెన్స్ బృందాలతో సమన్వయం చేసుకుని గ్రీనరీ నిర్వహణ, స్వీపింగ్, పరిసరాల పరిశుభ్రత కోసం అవసరమైన అంచనాలను సిద్ధం చేసి, టెండర్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు.అదేవిధంగా డ్రైన్ల మరమ్మతులు, లైటింగ్ మరియు ఇతర అవసరమైన మౌలిక వసతుల పనులకు ఇంజినీరింగ్ విభాగం ఎస్టిమేట్లు సిద్ధం చేసి, నిబంధనల ప్రకారం టెండర్ ప్రక్రియను చేపట్టాలని ఆదేశించారు.

**పీర్జాదిగూడ పెద్ద చెరువులో నిమజ్జన ఏర్పాట్లు**

అనంతరం పీర్జాదిగూడ పెద్ద చెరువులో గణేష్ నిమజ్జన ఏర్పాట్లను కమిషనర్ పరిశీలించారు. నిమజ్జన సమయంలో అవసరాన్ని బట్టి క్రేన్‌ను ఇతర నిమజ్జన ప్రాంతాలకు తరలించే అంశంపై సంబంధిత పోలీస్ ఏసీపీతో సమన్వయం చేసుకుని నిర్ణయం తీసుకోవాలని అధికారులకు సూచించారు.

నిమజ్జన ప్రాంతంలో భక్తుల భద్రత, సౌకర్యం, రాకపోకలు, పారిశుధ్యం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు.

**పారిశుధ్యం, ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత**

బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ప్రతిరోజూ పకడ్బందీగా శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని కమిషనర్ ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు ఫాగింగ్, దోమల నియంత్రణ ఇతర ఆరోగ్య పరిరక్షణ చర్యలను క్రమం తప్పకుండా చేపట్టాలని సూచించారు.

గణేష్ నిమజ్జన ప్రాంతాల్లో ప్రత్యేకంగా పారిశుధ్య సిబ్బందిని మోహరించి, నిమజ్జనం పూర్తయ్యే వరకు ప్రాంతాలను పరిశు భ్రంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు మెరుగైన పారిశుధ్యం, ట్రాఫిక్ సౌకర్యం, పచ్చదనం మౌలిక వసతులు అందేలా అన్ని విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ఇచ్చిన ప్రతి ఆదేశాన్ని నిర్ణీత సమయంలో అమలు చేసి, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

ఈ క్షేత్రస్థాయి పర్యటనలో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ ఏ. శైలజ, మున్సిపల్ ఇంజినీర్లు ఏఈ రాకేష్, ఏఈ సాయి కిరణ్, ఏసీబీ, నాగిరెడ్డి, టు బి డి మేనేజర్ హరితతో పాటు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సౌకర్యాలు, పరిశుభ్రత, సురక్షిత రాకపోకలు, పచ్చదనం గణేష్ నిమజ్జన ఏర్పాట్లను సమగ్రంగా పర్యవేక్షిస్తూ బోడుప్పల్ సర్కిల్‌ను మరింత పరిశుభ్రంగా సురక్షితంగా మరియు ప్రజలకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ ఆదేశించారు.

# ఓటరు జాబితా ప్రక్షాళనకు పకడ్బందీ చర్యలు

### క్షేత్రస్థాయి పనితీరును పరిశీలించిన సీఈఓ సుదర్శన్‌రెడ్డి,కలెక్టర్ నారాయణరెడ్డి




**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి)** ఓటరు జాబితా ప్రక్షాళనలో భాగంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ాx=--2026) ప్రక్రియను మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు ఎన్నికల యంత్రాంగం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సీ. సుదర్శన్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి నాగోల్ వార్డు కార్యాలయంతో పాటు కుర్షి కాలనీ, శాతవాహననగర్ కమ్యూనిటీ హాల్‌ను సందర్శించి ాx=--2026 ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ జోనల్ కమిషనర్/ ఈఆర్వో శ్రీ వికాస్ మహతో పాటు సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు. సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల వివరాల సేకరణ, ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ,వివరాల పరిశీలన,పాత ఓటర్ల జాబితాలతో అనుసంధానం, వ్యత్యాసాల గుర్తింపు తదితర అంశాలపై అధికారులు వివరాలను పరిశీలించారు.

**అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా...**

ఓటర్ల జాబితా సవరణలో అర్హులైన ప్రతి ఓటరు పేరు ఉండేలా, అనర్హులు లేదా తప్పుగా నమోదైన వివరాలను నిబంధనల ప్రకారం గుర్తించేలా చర్యలు తీసుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో బూత్ లెవల్ అధికారులు నిర్వహిస్తున్న పనితీరును ఉన్నతాధికారులు పరిశీలించి, ప్రక్రియలో ఎలాంటి లోపాలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించినట్లు సమాచారం.

**ప్రతి దశను నిశితంగా పరిశీలన**

నాగోల్ వార్డు కార్యాలయం, కుర్షి కాలనీ, శాతవాహననగర్ ప్రాంతాల్లో ాx=--2026 అమలు తీరును పరిశీలించిన అధికారులు ఓటర్ల నుంచి స్వీకరించిన వివరాలు, సంబంధిత రికార్డులు, క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించారు. ఓటర్లకు ప్రక్రియపై అవగాహన కల్పించడంతో పాటు, వారి సందేహాలను నివృత్తి చేసేలా అధికారులు అందుబాటులో ఉండాలని దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది.ాx=--2026 ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితాను పారదర్శకంగా,తప్పులు లేకుండా రూపొందించడమే లక్ష్యంగా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.

# బహిరంగ వేలంతో బయటపడ్డ షట్టర్ల అద్దెదారుల బాగోతం..

### ఉద్దేమర్రిలో ప్రభుత్వ నిధులతో గ్రామకంఠంలో నిర్మించిన మడిగేలను కబ్జా చేసేందుకు కుట్ర..?
### షెట్టర్లు మావెనంటూ కోర్టు స్టే తెచ్చుకున్న అద్దెదారులు..
### ఉద్దెమర్రి దుకాణ సముదాయాల కీరాయిదారుల పెత్తనంపై అధికారులు చర్యలు తీసుకోవాలి

**శామీర్‌పేట్, సెప్టెంబర్ 23,(ప్రజాజ్యోతి)** ఇసంత రమ్మంటే ఇల్లంతా మాదే అన్నట్టు ఆ సామెతను నిజం చేస్తూ మూడుచింతలపల్లి మున్సిపాలిటీలోని ఉద్దేమర్రి లో ఓ సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. మూడుచింతలపల్లి మున్సిపాలిటీ ఉద్దెమర్రి గ్రామంలోని ప్రభుత్వ షట్టర్లను బహిరంగ వేలం వేయడానికి మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో గల ప్రభుత్వానికి చెందిన దుకాణ సముదాయాలు (మడిగెలు) లకు మున్సిపల్ అధికారులు ఇటీవల నోటీసులు జారీ చేశారు. కాగా ఉద్దేమర్రి వార్డు కార్యాలయంలోని ప్రధాన చౌరస్తాలో ఉన్న ప్రభుత్వ స్థలంలో నిర్మించిన షెటర్లు మాకే ఉండాలని అధికారులతో కీరాయిదారులు వాగ్వాదానికి దిగారు. మున్సిపల్ పాలకవర్గం తీసుకున్న నిర్ణయానికి అద్దెదారులు అందరూ కట్టుబడి ఉండాలని కిరాయిదారులకు అధికారులు నచ్చజెప్పారు. మాకు ఒక నెల సమయం కావాలంటూ కిరాయిదారులు అధికారులు మభ్యపెట్టి కోర్టు నుంచి ఈ షెటర్లు మావి అంటూ స్టే తెచ్చుకున్నారు. దీంతో అద్దెదారుల అసలు బాగోతం బయటపడింది. గత 30 సంవత్సరాల క్రితం ప్రభుత్వం నిధులతో నిర్మించిన షట్టర్లలో కిరాయికి ఉంటూ ప్రతి నెల కిరాయిలు చెల్లిస్తూ తీరా మున్సిపల్ అధికారులు బహిరంగ వేలం వేయడానికి చర్యలు చేపడుతున్న వేళ అద్దెదారులు దుకాణ సముదాయాలను తమ సొంత ఆస్తులుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ ఆస్తులపై హక్కులు తమకే ఉన్నట్లుగా వ్యవహరిస్తుండడంతో ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. గ్రామానికి చెందిన షట్టర్ల పై వివాదాలను కోర్టుల వరకు తీసుకెళ్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ప్రభుత్వానికి చెందిన షట్టర్లను నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తున్న అద్దెదారులపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు అధికారులు తక్షణమే స్పందించాలని ఉద్దేమర్రి వార్డు ప్రజలు కోరుతున్నారు.

ఉద్దెమర్రి షట్టర్లను యధావిధిగా బహిరంగ వేలం వేస్తాం
మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్

మూడుచింతలపల్లి మున్సిపాలిటీలోని అన్ని వార్డు కార్యాలయాలోతో పాటు ఉద్దెమర్రి వార్డు కార్యాలయంలోని షెటర్లను బహిరంగ వేలం వేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ తెలిపారు. బహిరంగ వేలం నిలుపుదల చేయాలని మాకు ఎలాంటి కోర్ట్ ఉత్తర్వులు రాలేదని కమిషనర్ తెలిపారు. ఆసక్తి ఉన్నవారు దుకాణ మడిగేలకు డీడీలు కట్టుకోవచ్చని తెలిపారు.






# రూ 6.70 లక్షల ఓజీ కుష్,మద్యం బాటిల్ల పట్టివేత

### 60 గ్రాముల ఓ జి కుష్.
### 14 ఖరీదైన మద్యం బాటిల్ల స్వాదినం






**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** రాష్ట్రాలను దాటించి.. ఆన్లైన్లో కంప్యూటర్ కీబోర్డ్ ముసుగులో పెద్ద మొత్తంలో ఓ జి కుష్ ను దిగుమతి చేసుకొని హైదరాబాద్ లో అమ్మకాలు జరుపుతున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ టీం సీఐ రమేష్ సిబ్బంది కలిసి పట్టుకున్నారు.దంతూరి వాసుదేవ వర్మ, చెడిపూడి కుందన్ రెడ్డి ఇంట్లో తనిఖీలు చేయగా ఖరీదైన శివాజీ రీగల్ పురాతనమైన బాటిళ్ల ను కూడా 14 నిందితుల ఇంటిని నుంచి ఎస్టిఎఫ్ టీం ఏ సీజ్ చేశారు.ఈ కేసులో దంతూరి వాసుదేవ వర్మ, చెడిపూడి కుందన్ రెడ్డిలను అరెస్టు చేశారు. పట్టుకున్న ఓజిగుష్ మద్యం బాటిల్లు మొత్తంగా రూ. 6.70 లక్షలు గా ఉంటుందని అంచనా వేశారు.నిందితుల వద్ద ఉన్న 60 గ్రాములు 14 మద్యం బాటిల్లను కూకట్పల్లి ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సీఐ తెలిపారు.

# ఆహార భద్రత నిబంధనలు పక్కాగా అమలు కావాలి



**ఉప్పల్ సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి :** జిల్లా స్థాయి సలహా కమిటీ ( డి ఎల్ ఎ సి ) సమావేశంలో అధికారుల ఆదేశం ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా జిల్లాలో ఆహార భద్రతా ప్రమాణాల చట్టం ( ఎఫ్ ఎస్ ఎస్ యాక్ట్ ) నిబంధనలను కఠినంగా అమలు చేయాలని జిల్లా స్థాయి సలహా కమిటీ అధికారులను ఆదేశించింది. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ( ఐ డి ఓ సి ) జిల్లా స్థాయి ఆహార భద్రత సలహా కమిటీ త్రైమాసిక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఆహార భద్రత నియంత్రణ, ఆకస్మిక తనిఖీలు, ప్రజల ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జిల్లా పరిధిలోని సంక్షేమ వసతి గృహాలు (హాస్టళ్లు), పాఠశాలల్లో నెలకు కనీసం రెండింటి చొప్పున ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని నిర్ణయించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలు, ఆసుపత్రులు/వైద్య కళాశాలల క్యాంటీన్లలో ఆహార నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర ఆహార విక్రయ కేంద్రాల్లో పరిశుభ్రత లోపాలు, పారిశుద్ధ్య నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించాలి. నిబంధనలు పాటించని వ్యాపారాలకు నోటీసులు, ఇంప్రూవ్‌మెంట్/షోకాజ్ నోటీసులు జారీ చేసి, నిర్ణీత గడువు ముగిసిన తర్వాత పునఃపరిశీలన నిర్వహించాలి.

ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి (డి యం ఁ హెచ్ ఓ ), జిల్లా విద్యాశాఖ అధికారి ( డీఈవో ), పంచాయతీ అధికారి, జిల్లా ఆహార భద్రతా నియమిత అధికారి (ఫుడ్ సేఫ్టీ డిజైనటెడ్ ఆఫీసర్ / ఎఫ్ ఎస్ ఓ )ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో తొలి స్టోర్‌తో భారత్‌లోకి అడుగుపెట్టిన కెల్లీ ఫెల్డర్




**హైదరాబాద్ (ప్రజాజ్యోతి)** అంతర్జాతీయ హై-స్ట్రీట్ ఫ్యాషన్ బ్రాండ్ కెల్లీ ఫెల్డర్ భారత మార్కెట్‌లోకి ప్రవేశించింది. హైదరాబాద్‌లో బ్రాండ్ తన తొలి స్టోర్‌ను ప్రారంభించింది. భారత్‌లో తమ కార్యకలాపాల విస్తరణకు హైదరాబాద్‌ను తొలి నగరంగా ఎంచుకున్నట్లు సంస్థ తెలిపింది. కొలంబోలో ప్రారంభమైన కెల్లీ ఫెల్డర్, ఈ మధ్య మెల్‌బోర్న్ (ఆస్ట్రేలియా)లో తన కార్యకలాపాలను విస్తరించింది. తాజాగా హైదరాబాద్‌లో స్టోర్ ప్రారంభించడం ద్వారా భారత మార్కెట్‌లోకి అడుగుపెట్టింది. రానున్న రోజుల్లో దేశంలోని ఇతర నగరాలకు కూడా విస్తరించే ఉద్దేశంతో సంస్థ ముందుకు సాగుతోంది. హైదరాబాద్‌లో జరిగిన స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నటి నేహా శర్మ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ప్రముఖ కంటెంట్ క్రియేటర్లు, ఆహ్వానితులు, ఫ్యాషన్ ప్రియులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్టోర్ ప్రారంభంతో పాటు పలు ఇంటరాక్టివ్ కార్యక్రమాలను కూడా నిర్వహించారు. కెల్లీ ఫెల్డర్ తన కలెక్షన్లలో మహిళల దుస్తులు, పురుషుల దుస్తులు, పెర్ఫార్మెన్స్‌వేర్, యాక్సెసరీస్ వంటి విభాగాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. వివిధ ఫ్యాషన్ విభాగాలకు సంబంధించిన ఉత్పత్తులను ఒకే స్టోర్‌లో అందించడం ద్వారా వినియోగదారులకు విస్తృతమైన ఎంపికలను అందించేలా స్టోర్‌ను ఏర్పాటు చేసినట్లు సంస్థ పేర్కొంది.

# ఆటో కార్మికుల సమస్యలపై ఐక్యంగా పోరాడుదాం

ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఉమామహేష్ పిలుపు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి )** గండి మైసమ్మ చౌరస్తా నుండి వివిధ ప్రాంతాలకు ప్రయాణికులను తీసుకెళ్లే ఆటో డ్రైవర్లు నేడు ఏఐటీయూసీ సంఘంలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఉమామహేశ్వర పాల్గొని వారికి సభ్యత్వాలు ఇచ్చి ఏఐటీయూసీలోకి ఆహ్వానం పలకడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐటీయూసీ కార్మికుల కోసం కార్మిక హక్కులు కాపాడడానికి 100 సంవత్సరాల క్రితమే ఆవిర్భవించి నేటికీ దేశంలో అతిపెద్ద గుర్తింపు సంఘం పనిచేస్తుందని దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో అన్ని ప్రాంతాలలో విస్తరించబడిన ఏకైక సంఘం ఏఐటీయూసీ అని కావున అందులో చేరి సభ్యత్వం తీసుకోవడం చాలా గర్వకారణం అని అన్నారు. ఈ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వాటిని సాధించుకునేంతవరకు ఆటో డ్రైవర్లు ఐక్యంగా ఉద్యమించాలని దానికి సిపిఐ మరియు ఏఐటియుసి సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆటో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమర్ ఖాన్ జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి జిల్లా నాయకులు నర్సింహులు సిపిఐ నాయకులు రాములు బాబు అతిథులుగా పాల్గొని ఆటో డ్రైవర్లకు ఏ కష్టం వచ్చినా స్పందిస్తామని వారి సమస్యల పరిష్కారం కోసం నిత్య అందుబాటులో ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా స్థానిక ఆటో డ్రైవర్లు ఖలీల్ అఖిల్ అహ్మద్ బాబర్ రాములు నరసింహ తదితరులతో పాటు పెద్ద ఎత్తున ఏఐటియుసిలో చేరడం జరిగింది.

# వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌లో 10 వ రోజు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసిన ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి:** వెంకట్రెడ్డి నగర్ డివిజన్‌లోని పలు మండపాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తుల కోసం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా భక్తులు, మండపాల నిర్వాహకులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని అందరి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమానికి ఆహ్వానించి, ఆత్మీయంగా స్వాగతించిన మండపాల అధ్యక్షులు, నిర్వాహకులు కాలనీ వాసులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు

# యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం

హోమియోపతి వైద్యురాలు డాక్టర్. శ్రీలేఖ





**శామీర్ పేట్, సెప్టెంబర్ 23,(ప్రజాజ్యోతి)** యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని మూడుచింతలపల్లి హోమియోపతి వైద్యురాలు డాక్టర్ శ్రీలేఖ అన్నారు. బుధవారం ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని మూడుచింతలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,మరియు జిల్లా పరిషత్ హైస్కూల్ లో మూడు రోజుల పాటు ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఆయుర్వేద వైద్యంపై అవగాహన పెంచుకుని, ఆరోగ్య పరిరక్షణలో యోగ, ధ్యానాన్ని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఆయుర్వేద వైద్య విధానంలో అందుబాటులో ఉన్న చికిత్సా పద్ధతులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కెపిహెచ్ బి నుండి వేవ్‌రాక్ వరకు ప్రత్యేక బస్సు లేన్‌ల పపరిశీలన

సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి ట్రయల్ రన్ నిర్వహించబడింది



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 23 )ప్రజాజ్యోతి):** రవాణా శాఖ టిజి ఆర్టీసీ తో గతంలో జరిపిన చర్చలకు కొనసాగింపుగా,రద్దీ సమయాల్లో వేగవంతమైన రాకపోకలను సులభతరం చేయడం, ట్రాఫిక్ రద్దీని తగ్గించడం లక్ష్యంగా, కె.పి.హెచ్.బి నుండి వేవ్‌రాక్ వరకు టీజీఎస్ ఆర్టీసీ ఐటీ-కంపెనీ బస్సుల కోసం ఒక ప్రత్యేక లేన్‌ను ఏర్పాటు చేసే సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి ఒక ట్రయల్ రన్ నిర్వహించబడింది.వేగవంతమైన బస్సు రాకపోకలను సాధ్యం చేసేందుకు,తక్కువ స్టాప్‌లతో ప్రతిపాదిత ప్రత్యేక బస్సు సౌకర్యం యొక్క ట్రాఫిక్ ప్రవాహం,రహదారి సామర్థ్యం మరియు సాధ్యాసాధ్యాలను అంచనా వేయడానికి రహదారి,నగర ప్రణాళిక నిపుణులతో కలిసి ఈ ట్రయల్ రన్ నిర్వహించబడింది. ఈ ట్రయల్ రన్, ముఖ్యంగా రద్దీ సమయాల్లో, జేఎన్ టియు--బయోడైవర్సిటీ కారిడార్‌పై ట్రాఫిక్ కదలికను మరియు రద్దీని తగ్గించే చర్యల సాధ్యాసాధ్యాలను కూడా పరిశీలించింది. సున్‌ప్రీత్ సింగ్,ఐపీఎస్, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్, సైబరాబాద్, శేషాద్రిణి రెడ్డి,ఐపీఎస్, డీసీపీ ట్రాఫిక్-××, సైబరాబాద్; ట్రయల్ రన్ సమయంలో టీజీఎస్ఆర్టీసీకి చెందిన ఈడీ శ్రీధర్, ఎస్సీఎస్సీ సీఈఓ నవేద్ ఆలం ఖాన్, ఇతర అధికారులు సంబంధిత అధికారులు హాజరయ్యారు.

# జ్ఞానం నింపే విజ్ఞాన భాండాగారాలు గ్రంధాలయాలు

సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్

మేడిపల్లి నక్కర్తలో నూతన గ్రంథాలయ ప్రారంభోత్సవం

గ్రంథాలయ ఏర్పాటు హర్షించదగ్గ శుభ పరిణామం

సిఐ సత్యనారాయణ

గ్రంథాలయ ఏర్పాటుతో హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు





**యాచారం, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** గ్రంథాలయాలు జ్ఞానాన్ని నింపే విజ్ఞాన భాండాగారాలు అని సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ అన్నారు. మేడిపల్లి నక్కర్తలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని బుధవారం సర్పంచ్, పాలకవర్గం ఘనంగా ప్రారంభించారు. సర్పంచ్, పాల్గొన్న హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పిఎస్ సీఐ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు చరిత్ర, సంస్కృతి సంప్రదాయాలను అందించేలా గ్రంథాలయాలు దోహదపడతాయన్నారు. పోటీ ప్రపంచంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగులకు విద్యార్థులకు గ్రంథాలయాలు ఉపయుక్తంగా ఉండేలా కీలకపాత్ర పోషిస్తాయన్నారు. పాలకవర్గ సహకారంతో గ్రంథాలయాన్ని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. గ్రంథాలయం ఏర్పాటుతో విద్యార్థులు యువత గ్రామస్తులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దెంది మధుకర్ రెడ్డి, వార్డు సభ్యులు, పిఏసిఎస్ డైరెక్టర్ మక్కపల్లి స్వరూప, మాజీ ఎంపీటీసీ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోటె శ్రీశైలం, సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, ఎస్ఐ సునీల్, కందుకూరి బాలరాజు, కలకొండ అంజయ్య, పొద్దుటూరి రవీందర్ గుప్తా, ఎవిజి ఫౌండేషన్ చైర్మన్ ఆడాల గణేష్, జమ్మ మహేష్, జమ్మ గుండాలు, గడ్డం కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ ఆధ్వర్యంలో ఘనంగా గణనాథుల దర్శనం, నిమజ్జన కార్యక్రమాలు



**అల్వాల్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** తిరుమల సిటీ, వెంకటాపురం, గొల్లగూడ, ఇందిరానగర్, సుభాష్‌నగర్ ప్రాంతాల్లో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాల్లో మాజీ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన గణనాయకులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ నిమజ్జన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులతో కలిసి గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు, భక్తులతో మాట్లాడి ఉత్సవాల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలను నిర్వహించిన నిర్వాహకులకు ఆమె అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, భక్తి శ్రద్ధలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఆయా ప్రాంతాల ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకతతో బిఆర్ఎస్ లోకి భారీగా చేరికలు

షాబాద్ మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న ముద్దెంగూడకు చెందిన కాంగ్రెస్, బిజెపి నాయకులు



**షాబాద్, సెప్టెంబర్ 23( ప్రజాజ్యోతి ):** కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా వలసలు వస్తున్నట్లు షాబాద్ మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారం షాబాద్ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ముద్దెంగూడ సర్పంచ్ పర్వేద నర్సింలు, మాజీ సర్పంచ్ సుదర్శన్ ఆధ్వర్యంలో అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన కూర గోవర్ధన్ మాజీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు బి యదగిరి ,ఎన్ రమేష్,కె రాఘవేందర్,ఎం రవి,బి రమేష్,ఎన్ శివ,పి రమేష్,బి నర్సిములు,కె విష్ణు,వి మల్లేష్, జితే శ్రావణ్ , డోలు చంటి పటేల్ గూడెం నరేష్ ?తదితరులు అవినాష్ రెడ్డి సమక్షంలో గులాబీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులున్నారు.

# మల్కం పోటీలకు వెళుతున్న క్రీడాకారులకు ట్రాక్ సూట్ కిట్లను బహుకరించిన స్పోర్ట్స్ మెన్ యం,రమాకాంతరెడ్డి



**ఉప్పల్,సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి:** ఉత్తర ప్రదేశ్ ఝాన్సీ జిల్లాలో ఈనెల 25 నుండి 28 వరకు మల్కం నేషనల్ పోటీలు జరగనున్నాయి , ఆల్ ఇండియా ఇన్విటేషన్ మల్కం నేషనల్ పోటీలకు వెళ్లనున్న తెలంగాణ క్రీడాకారులకు అభినందనలు తెలియజేస్తూ ట్రాక్ షూట్ కిట్లను బహుకరించిన తెలంగాణ మల్కాబ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం రమాకాంత్ రెడ్డి,

ఈ సందర్భంగా రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలలో పాల్గొనాలని అన్నారు, క్రీడాకారులు అండర్ 16 బాలికలు ఆర్,గాయత్రి, డి,హర్షిత డి,శారద,ఎస్,నవ్య శ్రీ, బాలురు కే,మేఘనాథ్, ఎస్,వరుణ్, కోచ్ సూకపాల్,తదితరులకు అభినందనలు తెలియజేశారు

# కౌకూర్ మోడల్ మార్కెట్‌ను కాపాడిన ప్రజా విజయం

ఎక్సైజ్ స్టేషన్ ఏర్పాటు నిర్ణయం రద్దు.. జోనల్ కమిషనర్‌కు స్థానికుల కృతజ్ఞతలు



**అల్వాల్ సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి** కౌకూర్ మోడల్ మార్కెట్ భవనాన్ని ఎక్సైజ్ స్టేషన్‌కు కేటాయించే నిర్ణయాన్ని పునఃపరిశీలించి, ఎక్సైజ్ స్టేషన్ ఏర్పాటు నిర్ణయాన్ని రద్దు చేసినందుకు మల్కాజ్‌గిరి జోన్ జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, ఐఏఎస్‌ను కౌకూర్ ప్రజలు ఘనంగా సన్మానించారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు జోనల్ కమిషనర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మోడల్ మార్కెట్ భవనాన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించాలన్న ప్రజల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని ఎక్సైజ్ స్టేషన్ ఏర్పాటు నిర్ణయాన్ని రద్దు చేసేందుకు చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా భారత్ నగర్‌లో అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రిటైనింగ్ వాల్ నిర్మాణంతో పాటు మూడు వీధుల్లో మెట్ల (స్టెప్స్) నిర్మాణ పనులకు సాంక్షన్ మంజూరు చేయాలని జోనల్ కమిషనర్‌ను ప్రజలు కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కమిషనర్, వీలైనంత త్వరగా సంబంధిత ప్రక్రియను ప్రారంభించి పనులకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కౌకూర్ ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు సానుకూలంగా స్పందించడంపై తుడిమెళ్ల మల్లికార్జున్‌తో పాటు స్థానిక ప్రజలు జోనల్ కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోమారం అంజిరెడ్డి, వేణు గౌడ్, సామల మాధవ్ రెడ్డి, కిష్టయ్య, ప్రవీణ్ రెడ్డి, శివరాజ్, హరిబాబు, నక్కా శివ, చందు, కోటయ్య, జగన్నాథం, హేమంత్, వరుణ్, పోచమ్మ, ఉమా, ప్రమీల, లక్ష్మీ, షబానా, మల్లమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి జోనల్ ఆఫీస్ గణేష్ లడ్డూ వేలం పాట

కాంట్రాక్టర్ వెంగళరావు ఒక్క లక్ష 80 వేలకు గణేష్ లడ్డూలు కైవసం చేసుకున్నారు

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి జోన్ పరిధిలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన గణేష్ లడ్డూ వేలం పాట కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ వేలం పాటలో నారాయణ్ అమిత్ ఐఏఎస్ జోనల్ కమిషనర్,భక్తులు, స్థానిక ప్రముఖులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చివరకు కాంట్రాక్టర్ వెంగళరావు రూ. 1,80,000/- (ఒక లక్షా ఎనభై వేలు) లకు లడ్డూను దక్కించుకున్నారు. వేలం పాటలో అత్యధిక ధరకు లడ్డూను దక్కించుకున్న వెంగళరావు గారికి నిర్వాహకులు, భక్తులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. గణేష్ మహారాజ్ కృపతో ఆయనకు సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీరప్ప గడ్డ డివిజన్‌లో వినాయక పూజ, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి



**ఉప్పల్,సెప్టెంబర్ 23,ప్రజా జ్యోతి :** బీరప్ప గడ్డ డివిజన్ పరిధిలోని స్థానిక నాయకులు సల్ల వీరారెడ్డి ప్రత్యేక ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన వినాయక చవితి పూజా కార్యక్రమం అన్నదాన కార్యక్రమంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ?గణేష్ మండపం వద్ద ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులతో కలిసి బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అర్చనలు చేశారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి భక్తులకు స్వయంగా ప్రసాదాన్ని వడ్డించారు.

# బాకారం జాగీర్‌లో గణనాథుడి లడ్డూకు భారీ ధర

రూ.7.61 లక్షలకు లడ్డూ దక్కించుకున్న సామ ప్రభాకర్‌రెడ్డి

వేలంపాటలో పోటాపోటీగా పాల్గొన్న గ్రామస్తులు



**మొయినాబాద్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండల పరిధిలోని బాకారం జాగీర్ గ్రామంలోని శివాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూ వేలంపాట ఉత్సాహభరితంగా సాగింది. నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథుడి లడ్డూను దక్కించుకునేందుకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటాపోటీగా వేలం పాట పాడారు. దీంతో లడ్డూకు భారీ ధర పలికింది. హోరాహోరీగా సాగిన వేలంపాటలో గణనాథుడి లడ్డూను సామ ప్రభాకర్‌రెడ్డి రూ. 7,61,000లకు దక్కించుకున్నారు. వేలంపాటలో అధిక ధరకు లడ్డూను దక్కించుకోవడంతో గ్రామస్తులు ఆయనను అభినందించారు. వినాయకుడి ఆశీస్సులతో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, శివాలయం కమిటీ సభ్యులు కలిసి లడ్డూను సామ ప్రభాకర్‌రెడ్డికి అందజేశారు. ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రుల సందర్భంగా నిర్వహించే లడ్డూ వేలంపాటకు గ్రామంలో ప్రత్యేక ప్రాధాన్యత ఉందని వారు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, శివాలయం కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

# బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సుక్క కిరణ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ ,సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి :** ఉప్పల్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సుక్క కిరణ్ పుట్టినరోజు సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సుక్క కిరణ్‌కు హృదయ పూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే ఆశీర్వాదాలు తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని సుక్క కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు సుఖ కిరణ్ కు శాలువాతో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో చిలుక నగర్ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఉప్పల్ డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు ముష్యం శీను, అన్య బాలకృష్ణ, పూడూరి జితేందర్ రెడ్డి, పిల్లి నాగరాజు, అల్వాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# థాంగ్-టా(మార్షల్ ఆర్ట్స్) క్రీడాకారిణికి పూడూరి జితేందర్‌రెడ్డి ఆర్థిక ప్రోత్సాహం



**ఉప్పల్,సెప్టెంబర్ 23, ప్రజాజ్యోతి:** ఉప్పల్ డివిజన్‌లోని శాంతినగర్‌కు చెందిన ఇంటర్ విద్యార్థిని వేదశ్రీ 32వ జాతీయ థాంగ్-టా(మార్షల్ ఆర్ట్స్) ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైంది. జమ్ము కశ్మీర్‌లో ఈ నెల 25 నుంచి అక్టోబర్ 4 వరకు జరగనున్న పోటీల్లో అండర్ 52 కేజీ విభాగంలో ఆమె పాల్గొననుంది. అయితే, జమ్ము కశ్మీర్‌కు వెళ్లి పోటీల్లో పాల్గొనడం ఖర్చుతో కూడినది కావడంతో విద్యార్థిని కుటుంబం ఉప్పల్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పూడూరి జితేందర్‌రెడ్డి(ఉప్పల్ పీజేఆర్)ను సంప్రదించింది. వెంటనే స్పందించిన జితేందర్‌రెడ్డి రూ.15 వేలు ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించేందుకు ముందుకొచ్చారు. ఈ డబ్బులను బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతులమీదుగా వేదశ్రీ కుటుంబానికి అందించారు. ఎమ్మెల్యే పోటీల్లో సత్తా చాటాలని, ఉప్పల్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ - ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో బయో వ్యర్థాల నిర్వహణపై అవగాహనా సదస్సు







**ఉప్పల్, సెప్టెంబర్ 23,ప్రజా జ్యోతి :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ లో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బయో వ్యర్థాల ప్రమాద తీవ్రత, నిర్వహణపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకి అవగాహనా సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. సిహెచ్ సత్యనారాయణ మాట్లాడుతూ, "బయోమెడికల్ వ్యర్థాలు సరైన విధంగా వర్గీకరించకపోతే మానవ ఆరోగ్యానికి, పర్యావరణానికి తీవ్రమైన ముప్పు కలుగుతుంది. విద్యార్థులు, సమాజం కలిసి దీన్ని నియంత్రించాలి"అని పేర్కొన్నారు. ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమ అధికారి జె. విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ, "ప్రతి ఆసుపత్రి, ప్రయోగశాల, హెల్త్‌కేర్ సెంటర్ లో వ్యర్థాలను పసుపు, ఎరుపు, నీలం, నల్ల బిన్స్ లో వేరు చేయడం తప్పనిసరి. ఆటోక్లేవ్, ఇన్సినరేషన్ వంటి శాస్త్రీయ పద్ధతుల ద్వారా శుద్ధి చేయాలి" అని వివరించారు. సదస్సులో ప్రధానవక్తగా బయో మెడికల్ వ్యర్థాలపై పరిశోధన చేసిన రసాయన శాస్త్ర సహాయాచార్యులు శ కె.గీత ప్రసంగిస్తూ "బయో వ్యర్థాల వర్గీకరణ, శుద్ధి పద్ధతులు, పర్యావరణ పరిరక్షణ"పై అవగాహన కల్పించారు. వృక్షశాస్త్ర అధ్యాపకులు డా. ఆర్. చంద్రసాగర్, జంతుశాస్త్ర పరిశోధకులుడా. సిహెచ్. అంజయ్యలు మాట్లాడుతూ, "బయో వ్యర్థాల సమస్య కేవలం ఆసుపత్రులకే పరిమితం కాదు; ఇది సమాజం మొత్తం ఆరోగ్యానికి ముప్పు. అందుకే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి" అని తెలిపారు. ఎన్ఎస్ఎస్, ఎకో క్లబ్ ఆధ్వర్యంలో పోస్టర్లు, నినాదాలు ద్వారా ప్రజల్లో అవగాహన కలిగించే ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. శుభ్రమైన పరిసరాలే ఆరోగ్యకరమైన జీవితానికి పునాది అని ఈ కార్యక్రమంతో అవగాహన ఏర్పడింది.

# పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి

**ఆరోగ్య సమస్యలు.. అప్పుల బాధతో విషాదం**

**చేవెళ్ల, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** పురుగుల మందు సేవించిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. తంగడపల్లి గ్రామానికి చెందిన పెద్ద భానోళ్ల పరమేష్ (31) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 21న కాలు సరిగా నడవకపోవడంతో గ్రామానికి చెందిన దండు రమేష్ బైక్‌పై పరమేష్‌ను పొలానికి తీసుకెళ్లాడు. కొంతసేపటి తర్వాత ఆకలిగా ఉందని చెప్పడంతో రమేష్‌ను పండ్లు తీసుకురావడానికి పంపించాడు. సాయంత్రం 4 గంటల సమయంలో రమేష్ తిరిగి వచ్చేసరికి పరమేష్ బావిలో ఉన్నాడు. అతడి అరుపులు విని బావిలోకి దిగి బయటకు తీసుకొచ్చాడు. పరమేష్ నోట్లో నురుగు రావడంతో ఆరా తీయగా పురుగుల మందు సేవించినట్లు తెలిపాడు. వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి పరమేష్‌ను వికారాబాద్‌లోని మిషన్ హాస్పిటల్‌కు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడ చేర్చుకోకపోవడంతో ఈషా హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ బుధవారం ఉదయం 7.20 గంటలకు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పరమేష్ కొంతకాలంగా లివర్ సమస్యతో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడని, ఇందుకోసం అప్పులు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆరోగ్య సమస్యలు, అప్పుల బాధతోనే ఈ ఘటనకు పాల్పడి ఉండవచ్చని పేర్కొన్నారు. తన భర్త మృతిపై ఎవరిపైనా అనుమానం లేదని మృతుడి భార్య పోలీసులకు తెలిపింది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహానికి పంచనామా, పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.



# రోగులకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం కావాలి

జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి
ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు
వసతుల్ని సమీక్షించేందుకే ఆసుపత్రి సందర్శన
24 గంటలు వైద్యులు అందుబాటులోనే ఉండాలి
వైద్య సేవల విషయంలో నిర్లక్ష్యం వహించవద్దు
స్థానిక మండల ప్రాథమిక పాఠశాల సందర్శన
విద్యార్థుల సౌకర్యార్థం వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేయాలి





**యాచారం, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** వైద్య సేవల కోసం వచ్చే రోగులకి వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధానంగా ఆసుపత్రిలో రోగులకు అందించే వైద్య సేవలు తీరుని పరిశీలించడంతోపాటు ఆస్పత్రిలో నిల్వ ఉన్న మందులను వైద్య సిబ్బంది హాజరును తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ క్రమం తప్పకుండా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్యులంతా ఉండాలని రాత్రి వేళల్లో కూడా డ్యూటీ డాక్టర్ల వైద్య సేవలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్ నవీన్ కుమార్ ను ఆదేశించారు. సేవల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు లక్ష్యం కావాలని రోజు ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన మందుల్ని అందుబాటులో ఉంచాలన్నారు. ఆసుపత్రిలో వసతుల్ని సమీక్షించేందుకే ఆకస్మిక తనిఖీలు అన్నారు. అనంతరం స్థానిక మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో కలిసి తరగతి గదిలో కూర్చొని పాఠాలు విన్నారు. పాఠశాలలోని వసతుల విషయమై ఆరా తీశారు. విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కోసం వాటర్ ఫిల్టర్ లేదని స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. విద్యార్థుల సౌకర్యార్థమై వెంటనే వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేయాలని ఎంఈఓ పాండురంగారెడ్డి, స్థానిక సర్పంచ్ కు సూచించారు. సర్పంచ్ మస్కు అనిత శరణం, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సత్యరత్న, తహసిల్దార్ అయ్యప్ప, ఎంఈఓ పాండురంగారెడ్డి, ఏపీఎం రవీందర్ తదితర గ్రామస్తులు తనిఖీల్లో పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి సర్పంచులే సారథులు!

సమస్యలు గుర్తించి.. అధికారులతో సమన్వయంతో పరిష్కరించాలి
ఎమ్మెల్యే కాలే యాదయ్య
13 పంచాయతీలకు కొత్త భవనాలు.. రూ.2.60 కోట్ల నిధులు





**చేవెళ్ల, సెప్టెంబరు 23 (ప్రజా జ్యోతి):** గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ప్రజలు అప్పగించిన బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మండలంలోని 13 గ్రామపంచాయతీల్లో నూతన భవనాల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఒక్కో పంచాయతీకి రూ.20 లక్షల చొప్పున మొత్తం రూ.2.60 కోట్ల నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. గ్రామాల్లో రహదారుల మరమ్మతులు, కొత్త రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించిందన్నారు.

**దసరా నుంచి కొత్త పింఛన్లు**

దసరా నుంచి కొత్త పింఛన్లు జారీ చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కోసం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి జాబితాలను త్వరగా ఎంపీడీవోకు అందజేయాలని సూచించారు. మండలంలోని 25 గ్రామాలకు గాను ఇప్పటివరకు ఏడు గ్రామాల నుంచే జాబితాలు అందాయని తెలిపారు. మిగిలిన గ్రామాల సర్పంచులు, అధికారులు వెంటనే స్పందించి జాబితాలను సమర్పించాలని కోరారు.

**సమన్వయంతోనే అభివృద్ధి గ్రామాల అభివృద్ధికి**

ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని యాదయ్య సూచించారు. గ్రామాలకు సంబంధించిన సమస్యలు, సమాచారాన్ని ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సర్పంచులను కోరారు. ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా అమలయ్యేలా చూడాలన్నారు.
విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావద్దని అధికారులను హెచ్చరించారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సన్నవరి రకాలనే సాగు చేయాలి

నూనె గింజల సాగు విస్తీర్ణం పెంచాలి
ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాలి
ఆత్మ చైర్మన్ పట్లోళ్ళ శంకర్ రెడ్డి
ఎడిఎ కే అరుణ, ప్రధాన శాస్త్రవేత్త భారతి

**తాండూరు సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి :-** రైతులు తప్పనిసరిగా సన్న రకం వరి పంటను సాగు చేయడానికి ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందని ఆత్మ కమిటీ తాండూర్ సబ్ డివిజన్ చైర్మన్ శంకర్ రెడ్డి, తాండూరు వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త భారతి, తాండూర్ వ్యవసాయ డివిజన్ అధికారి కె అరుణ రైతులకు సూచించారు. బుధవారం రోజు తాండూరు మండలం బెల్కటూరు గ్రామంలోని రైతువేదిక భవనం రైతులకు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ ) ఆధ్వర్యంలో రికగ్నిషన్ ఆఫ్ ప్రియర్ లర్నింగ్ (ఆర్ పి ఎల్ ) ద్వారా స్థానిక మండల వ్యవసాయ అధికారి కొమురయ్య ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తాండూర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు రైతులకు పలు కీలకమైన అంశాలపై అవగాహన కల్పించారు. అందులో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి రైతు సన్న రకం వరి ని సాగు చేసే విదంగా రైతులకు అవగాహన కల్పించాల్సిందిగా ఉందన్నారు. ప్రస్తుతం రబీలో రైతులు వరి పంట లో సన్నరకాల విస్తీర్ణము పెంచడము, సన్నరకాల వడ్లని రైతులు సాగు చేయాలన్నారు. అదేవిదంగా ప్రభుత్వం గుర్తించిన 8 రకాల వడ్లను మాత్రమే రైతులు పండించి రూ 500ల బోనస్ కూడ పొందాలన్నారు. అంతే కాకుండా మార్కెట్లో డిమాండ్ కు అనుగుణంగా ధరను పొందవచ్చు. మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న ఈ సన్నవరి రకాలను సాగు చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని వివరించారు. అదే విదంగా నూనె గింజల సాగు విస్తీర్ణం కూడ పెంచల్లన్నారు. గతంలో వలే సాంప్రదాయ పంటలతో పాటు నూనె గింజల పంటలు తెల్ల కుసుమ,వేరు శనగ ,ఆవాలు పంటల సాగు విస్తీర్ణాన్ని (ఏరియా) పెంచాల్సిన అవసరముందినారు. ఆయిల్ పామ్ సాగు చేయాలనే ప్రభుత్వం చేస్తున్న సహాయాన్ని రైతులకి వివరించారు. సాయిల్ హెల్త్ కార్డ్ ఆధారిత ఎరువుల వినియోగంలో రైతులు కనీసం 3 సంవత్సరాల కి ఒకసారి అయినా భూసార పరీక్షలను నిర్వహించి భూసార పరీక్షల (సాయిల్ హెల్త్ కార్డ్) సిఫారసుల ప్రకారమే రసాయన ఎరువులను వాడాలని సూచించారు. దీనివల్ల రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గి, రైతులకి డబ్బు ఆదా తో పాటు భూమి సారవంతం అవుతుందని శాస్త్రవేత్త భారతి సూచించారు.నానో ఎరువుల వాడకంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాన్నిచ్చే నానో యూరియా, నానో డి.ఎ.పి వంటి నానో ఎరువుల వినియోగం, ఉపయోగాలు వాటి ప్రాముఖ్యతను డెమో ద్వారా అధికారులు వివరించారు. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయం పైన రైతులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# కరడు కట్టిన కాంగ్రెస్ నేతకి ఘన సన్మానం

పిఏసిఎస్ చైర్మన్ పదవి అలంకరించిన అనిల్ కుమార్ కు జననీరాజనం



**యాలాల్ సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి** యాలాల పిఏసిఎస్ చైర్మన్ గా పదవిని అలంకరించిన కాంగ్రెస్ కడుగట్టిన నాయకులు భీమ్ శెట్టి అనిల్ కుమార్ కు రాజకీయ నాయకులు, శ్రేయోభిలాషులు, తాండూరు పట్టణ వ్యాపారస్తులు, ఆత్మీయులు బ్రహ్మరథం పడుతున్నారు. బుధవారం అక్కంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ సర్పంచ్ లక్ష్మీ రాములు ఉప సర్పంచ్ రవీందర్ దొర బాలప్ప, రాజు, రాళ్ల పేట నగేష్, కార్యదర్శి ఉద్దరిమల్లప్ప, వెన్నె చెడు తిరుమలయ్య, పుష్క ఆశప్ప, సాలేటి అనషప్ప, రాళ్లపేట రాములు, కొత్త మొగులప్ప, కురువ లక్ష్మప్ప, దొండ్లపల్లి రాములు, రవీందర్ రావులు పిఏసిఎస్ చైర్మన్ భీమ్ శెట్టి అనిల్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టించి పనిచేసేటువంటి వారికి తప్పకుండా పదవి దక్కుతుందనడానికి పిఏసిఎస్ చైర్మన్ పదవి ఉదాహరణ అని కొనియాడారు. అందరితో మమేకమై పార్టీలకతీతంగా అజాతశత్రువుగా పేరుపొందిన అనిల్ కుమార్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఈ సందర్భంగా భగవంతుని కోరుతున్నామన్నారు. తమ గ్రామం తరపున ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇస్తున్నామన్నారు. అనిల్ కుమార్ లాంటి మనసున్న మనిషి పిఏసిఎస్ చైర్మన్ గా ఎంపిక చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

**ధారూర్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):**మండలం సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి నర్సింలు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2: 30 గంటలకు మండల కేంద్రంలోనీ రైతు వేదికలో సమావేశాన్ని నిర్వంచనున్నామని, మండల ఆయా శాఖల అధికారులు, సర్పంచులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

# కంటి వెలుగుకు 'పుష్పగిరి' చేయూత

కంటి ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు
సర్పంచ్ పులుమామిడి అశోక్
నాంచేరిలో ఉచిత కంటి వైద్య శిబిరం



**చేవెళ్ల, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** గ్రామీణ ప్రజల కంటి ఆరోగ్యానికి పుష్పగిరి ఐ ఫౌండేషన్ చేయూతనందించింది. చేవెళ్ల మండలం నాంచేరి గ్రామపంచాయతీ, అనుబంధ గ్రామాల ప్రజల కోసం సర్పంచ్ పులుమామిడి అశోక్ ఆధ్వర్యంలో పుష్పగిరి ఐ ఫౌండేషన్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి గ్రామస్తుల నుంచి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ.. ఆరోగ్యమే నిజమైన సంపదని, కంటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని అన్నారు. గ్రామీణులకు నాణ్యమైన కంటి పరీక్షలు, ఉచిత వైద్య సేవలు అందించడంతోపాటు అవసరమైన వారికి మెరుగైన చికిత్స అందించాలనే ఉద్దేశంతో శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిబిరాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేసిన పుష్పగిరి ఐ ఫౌండేషన్ సిబ్బంది శివ, త్రివేణి, యశ్వంత్‌లను సర్పంచ్ అశోక్ అభినందించారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పూర్ణ చందర్, వార్డు సభ్యురాలు సుశీల, మహిళా సంఘాల నాయకురాళ్లు వెంకటమ్మ, సత్యమ్మ, ప్రమీల, పురోహితులు మోనాచారి, అంగన్‌వాడీ టీచర్ అరుణ, ఆశా వర్కర్ ప్రమీలతో పాటు గ్రామ యువకులు పాల్గొన్నారు.

# బాలసదన్ ను సందర్శించిన చైల్డ్ కేర్ జిల్లా అధికారులు



**ఉప్పల్ సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి** మేడ్చల్––మల్కాజిగిరి జిల్లా జిల్లా జడ్జి శ్రీ వి. బాలభాస్కర్ రావు ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ( మేడ్చల్––మల్కాజిగిరి జిల్లా సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఎం/ఎస్,జి.ఎస్.ఎల్. ప్రియాంక ప్రభుత్వ బాలసదన్ హోంను సందర్శించారు.ఈ సందర్భంగా బాలసదన్‌లోని పిల్లల వసతి, భోజనం, ఆరోగ్యం, విద్య, రక్షణ వారికి అందుతున్న ఇతర సౌకర్యాలను పరిశీలించారు. పిల్లలతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసు కున్నారు.అలాగే బాలసదన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, రిజిస్టర్లు ఇతర సంబంధిత పత్రాలను పరిశీలించి, పిల్లల సంక్షేమం రక్షణకు సంబంధించిన అంశాలపై సిబ్బందికి తగిన సూచనలు చేశారు.పిల్లలకు నాణ్యమైన సంరక్షణ, విద్య అవసరమైన న్యాయ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యురాలు కె. నాగజ్యోతి,జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఇంతియాజ్ రహీం, నారపల్లి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్,సౌమ్య , బాలసదన్ సూపరింటెండెంట్ భవాని, డి సి పి యు సిబ్బంది బాలసదన్ హోం సిబ్బంది పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

## రాజీవ్ నగర్‌లో గణేష్ నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న మిరియాల ప్రీతమ్



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** చందానగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్‌లో నిర్వహించిన గణేష్ నిమజ్జన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తులతో కలిసి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ నిమజ్జన వేడుకల్లో స్థానిక ప్రజలు కమిటీ సభ్యులు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరిగింది.

## ఫ్రెండ్స్ యూత్ గణనాధుని లడ్డు వేలం పాట

మొదటి లడ్డు రూ. 30 వేలకు పైల వెంకటేష్ కైవసం

రెండవ లడ్డు రూ. 27 వేలకు హర్షవర్ధన్ చారి కైవసం



**యాచారం, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** గ్రామాల్లోని ప్రతిష్టించిన గణనాధుల వద్ద ప్రజల భక్తుల పూజలతో ఆధ్యాత్మిక భక్తి భావం వెల్లివిరుస్తుంది. నవరాత్రి ఉత్సవాలు భక్తజన సందోహం నడుమ భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మండల పరిధిలోని నందివనపర్తిలో ఫ్రెండ్స్ యూత్ వినాయక మండపం వద్ద ప్రతిష్టించిన గణనాధుని లడ్డును నిర్వాహకులు వేలం వేశారు. గణనాధుని ప్రసాదాన్ని కైవసం చేసుకుంటే ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉంటారని భక్తుల నమ్మకం. నువ్వా నేనా అంటూ పోటీపడుతూ ఎలాగైనా గణనాథుని ప్రసాదమైన లడ్డును కైవసం చేసుకోవాలని ఒకరికొకరు పోటీపడ్డారు. మొదటి లడ్డును పైల వెంకటేష్ రూ. 30 వేలకు కైవసం చేసుకోగా.. రెండవ లడ్డును రూ. 27 వేలకు పాలోజు శ్రీహర్షవర్ధన్ చారి కైవసం చేసుకున్నారు. అనంతరం కైవసం చేసుకున్న వారిని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## చిలుకూరు హోమియో ఆసుపత్రిలో ఘనంగా 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం

ఉచిత వైద్య శిబిరం.. మందుల పంపిణీ





**మొయినాబాద్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** చిలుకూరులోని హోమియో ఆసుపత్రిలో "ఆరోగ్యకరమైన రేపటి కోసం ఆయుర్వేదం" అనే నినాదంతో 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. శిబిరానికి వచ్చిన రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్య విధానం, దాని ఉపయోగాలు, ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన జీవన విధానంలో ఆయుర్వేదం పోషించే పాత్రను వైద్యులు వివరించారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ సంయుక్త రాణి, ఫార్మసిస్ట్ జె. శ్రీనివాస్ గౌడ్, యోగా ఇన్‌స్ట్రక్టర్ మహేశ్వరి పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ సాయిబాబా, కౌన్సిలర్ శిరీష, కౌన్సిలర్ జగపతి, యూత్ ప్రెసిడెంట్ వెంకట్ హాజరయ్యారు. అలాగే ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, వీఏఎన్ఎంలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు,

## మద్దూరులో రూ 3.55 లడ్డూను దక్కించుకున్న మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి



**షాబాద్, సెప్టెంబర్ 23 ( ప్రజాజ్యోతి )** షాబాద్ మండల కేంద్రంలోని మద్దూరు గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం ఉత్సాహంగా సాగింది. భక్తులు, గ్రామస్తులు పోటీపడి వేలంలో పాల్గొనగా లడ్డూ రూ. 3.55 లక్షలకు వేలం పలికింది. చివరకు గ్రామ మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి రూ. 3.55 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నరేందర్ రెడ్డిని అభినందించారు. వేలం కార్యక్రమంలో సర్పంచ్ రాజు నాయక్,ఉప సర్పంచ్ రామ్ రెడ్డి, గ్రామస్తులు, యువత, వినాయక మండప నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రగతి కాలనీ ఫేస్ 2 లో ఘనంగా అన్నదాన కార్యక్రమం



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి)** లెక్చరర్స్ కాలనీ డివిజన్ ప్రగతి కాలనీ పేజ్ 2 లో వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద కాలనీ అధ్యక్షులు ఎన్.వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యాదవ కుర్మ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జి భాస్కర్ యాదవ్ విచ్చేసి గణపయ్య విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కాలనీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ తో కలిసి భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రగతి కాలనీ భక్తులే కాకుండా పరిసర ప్రాంతాల కాలనీల నుండి మహిళలు భారీ సంఖ్యలో విచ్చేసి గణపయ్యను దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విచ్చేసే భక్తుల కోసం ఎలాంటి అసౌకర్యాల ఏర్పడకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని, సుమారు 1000 మంది భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఓబుల్ రెడ్డి, మురళీధర్ ముదిరాజ్, మహేష్,బిక్షం, హరిబాబు,గండి,సోను, ప్రభాకర్ గౌడ్,నర్సిరెడ్డి, శ్రీరాములు,రామలింగం, బిజెపి నాయకులు కడారి యాదగిరి,భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈనెల 24న ఘనపయ్య నిమజ్జన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, అన్నదాన కార్యక్రమానికి విచ్చేసి స్వామివారి ఆశీస్సులు అందుకున్న భక్తులందరికీ కాలనీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## గణేష్ నిమజ్జనం సందర్భంగా మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో బందోబస్తు రోల్‌కాల్

ఎస్ హెచ్ ఓ జలంధర్ డి ఐ శ్రీనివాస్ .



మేడిపల్లి పోలీస్ స్టేషన్లో గణేష్ నిమజ్జనం సందర్భంగా బందోబస్తు రోల్ కాల్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్హెచ్ఓ జలంధర్ డి ఐ శ్రీనివాస్ లు పాల్గొని బందోబస్తుకు హాజరైన పోలీసు సిబ్బందికి వారి వారి డ్యూటీ పాయింట్లు, విధులు, గణేష్ ఊరేగింపు మార్గాలు, నిమజ్జన ప్రదేశాలు, ట్రాఫిక్ నియంత్రణ, జనసందోహం నియంత్రణ మరియు శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించి అవసరమైన సూచనలు ఇచ్చారు. నిమజ్జనం కార్యక్రమం ప్రశాంతంగా మరియు సజావుగా జరిగేలా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే డీజేలు/అధిక శబ్దం నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, భక్తుల భద్రత సిబ్బంది మధ్య సమన్వయం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు

## వినాయక నిమజ్జనంలో భక్తులు అంతా అప్రమత్తంగా ఉండాలి

సంకేపల్లిగూడలో షాబాద్ సీఐ లక్ష్మీ రెడ్డి అవగాహన కార్యక్రమం



**షాబాద్,సెప్టెంబర్ 23: ( ప్రజాజ్యోతి )** వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు షాబాద్ సీఐ లక్ష్మీ రెడ్డి ఆధ్వర్యంలో సంకేపల్లిగూడలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువత, వినాయక మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ లక్ష్మీ రెడ్డి మాట్లాడుతూ వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సూచించారు. నిమజ్జన సమయంలో యువత జాగ్రత్తగా వ్యవహరించాలని, చెరువులు, నీటి ప్రాంతాల వద్ద అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడకుండా భక్తిశ్రద్ధలతో నిమజ్జన వేడుకలను నిర్వహించాలని కోరారు. గ్రామంలో నిమజ్జన ఏర్పాట్లు, భద్రతా చర్యలపై నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, వినాయక మండపాల నిర్వాహకులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుంట్లూరు ప్రభుత్వ హై స్కూల్ లో పుట్టగళ్ల అఖిల్ జన్మదిన వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి)** పుట్టగళ్ళ భాగ్యలక్ష్మి నరసింహ దంపతుల కుమారుడు పుట్టగళ్ల అఖిల్ జన్మదిన వేడుకలు కుంట్లూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ సెల్ చైర్మన్ పంది పెంటయ్య, కుంట్లూరు ప్రభుత్వ హై స్కూల్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తవిటి రాజేశ్వరి విచ్చేసి అఖిల్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులందరికీ రుచికరమైన భోజనాన్ని వారి చేతుల మీదుగా వడ్డించారు. పుట్టగళ్ల అఖిల్ జ్ఞాపకార్థం ప్రభుత్వ హైస్కూల్ కు సౌండ్ స్పీకర్ సిస్టం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, కందాడి, పూర్ణచందర్, సరస్వతి తవిటి మహేష్, పుట్టగల నిఖిల్, తవిటి హితీష్, కందాడి దినేష్ పాల్గొన్నారు.

## వివేకానంద యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ





**మేడ్చల్, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ 297 డివిజన్ పరిధిలోని పాత గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన వివేకానంద యూత్ వినాయక మండపంలో మంగళవారం ఘనంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా సుమారు వెయ్యి మందికి పైగా భక్తులకు అన్నప్రసాదం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. గత 45 సంవత్సరాలుగా వివేకానంద యూత్ సభ్యులు మేడ్చల్‌లో వినాయకుడిని ప్రతిష్ఠిస్తూ భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్భంగా పూజా కార్యక్రమాలతో పాటు అన్నప్రసాద వితరణ, ఇతర సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ భక్తులకు సేవలందిస్తున్నామని యూత్ సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు, స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జి ఎస్ పి ఎస్ ప్రభుత్వ హోమియో వైద్యకళాశాల లో ఆయుర్వేద దినోత్సవం



**ఉప్పల్ సెప్టెంబర్ 23 ప్రజాజ్యోతి** జిఎస్పిఎస్ ప్రభుత్వ హోమియో కళాశాలలో ఆయుర్వేద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా లింగరాజు మాట్లాడుతూ ఆదునిక ప్రపంచంలో కూడా ఆయుష్ వైద్యవిధానాల పట్ల ప్రజలకు మక్కువ పెరుగుతుందని వైద్యులు బాధ్యతతో ప్రజల్లో నమ్మకాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డా రామసుబ్బారావు, డా రామచంద్ర రెడ్డి విచ్చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయుష్ వైద్య విధానాలకు మంచి ప్రోత్సాహం ఇస్తున్నారని వీటిని ప్రజలకు మరింతగా చేరువ చెయ్యాల్సిన బాధ్యత యువ వైద్యులపై ఉందని తెలిపారు కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ డా శ్రీనివాసరెడ్డి, డాకృష్ణమూర్తి ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డా పార్థసారథి కళాశాల, ఆసుపత్రి వైద్యులు పీజీ స్కాలర్షిప్ ఇంటర్న్లు పాల్గొన్నారు

## గణేష్ లడ్డూకు రూ.2.50 లక్షలు!

మల్లికార్జున కాలనీలో వేలం.. నలుగురు కలిసి కైవసం



**చేవెళ్ల, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మల్లికార్జున కాలనీలో వినాయకుడి నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలంపాటలో గణేష్ లడ్డూకు భారీ ధర పలికింది. బీర్ల గణేష్, దయ్యాల మహేందర్, ఒగ్గు శ్రీకాంత్, గవ్వల శ్రీకాంత్ కలిసి రూ. 2,50,001లకు లడ్డూను కైవసం చేసుకున్నారు. వినాయకుడి దివ్య ప్రసాదమైన లడ్డూను సొంతం చేసుకోవడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. వేలంపాట సందర్భంగా కాలనీలో సందడి నెలకొంది. భక్తులు, కాలనీ వాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సిద్ధి వినాయక నగర్‌లో భక్తిశ్రద్ధలతో సామూహిక మహా హారతి



**అల్వాల్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** సిద్ధి వినాయక నగర్‌లో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా భక్తిశ్రద్ధలతో సామూహిక మహా హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బీజేయూఎస్ సభ్యులు కరుణశ్రీ,అనురాధ, దేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సామూహిక మహా హారతి సమర్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బండెల ఉదయ్ ప్రకాష్, మాచర్ల శ్రీనివాస్, లక్ష్మి, శ్వేత, కరుణ, మాధవి, వైష్ణవి, స్వాతి తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాలనీ వాసులతో కలిసి సామూహికంగా మహా హారతి నిర్వహించారు.భక్తి శ్రద్ధలతో జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన బీజేయూఎస్ సభ్యులు, బీజేపీ నాయకులు, కాలనీ వాసులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.


# “చిట్యాల్ మహిళ హత్య కేసులో కీలక తీర్పు”

“నిందితుడు దేవదాసుకు జీవిత ఖైదు.. రూ.లక్ష జరిమానా”

**పరిగి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు, రూ.1,00,000 జరిమానా విధిస్తూ వికారాబాద్ అదనపు జిల్లా ఁ సెషన్స్ న్యాయమూర్తి ప్రదీప్ నాయక్ బుధవారం తీర్పు వెలువరించారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపిన వివరాల ప్రకారం.. పరిగి మండలం చిట్యాల్ గ్రామానికి చెందిన బ్యాగరి కమల (35) ఆశా కార్యకర్తగా పనిచేస్తూ భర్త మృతి అనంతరం కుమార్తెతో కలిసి నివాసం ఉంటోంది. అదే గ్రామానికి చెందిన రావులగల్ల దేవదాసు అలియాస్ దాసు (36)తో ఆమెకు పరిచయం ఏర్పడింది. అయితే కొన్ని కారణాల వల్ల గత మూడేళ్లుగా తన ఇంటికి రావద్దని కమల అతడిని వారించింది. అయినప్పటికీ దేవదాసు తరచూ మద్యం సేవించి ఆమె ఇంటికి వచ్చి గొడవపడేవాడు. ఈ క్రమంలో 12 సెప్టెంబర్ 2016 రాత్రి దేవదాసు మద్యం మత్తులో కమల ఇంటికి వెళ్లి ఆమెతో గొడవపడ్డాడు. అనంతరం కక్ష పెంచుకున్న అతడు కమలపై కిరోసిన్ పోసి అగ్గిపుల్లతో నిప్పంటించాడు. మంటలు అంటుకున్న కమల కేకలు వేస్తూ నిందితుడి వైపు పరిగెత్తడంతో అతడికి కూడా మంటలు అంటుకున్నాయి. తీవ్రంగా గాయపడిన కమలను చికిత్స నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆసుపత్రి, హైదరాబాద్‌కు తరలించగా, చికిత్స పొందుతూ 14 సెప్టెంబర్ 2016న మృతి చెందింది. ఈ ఘటనపై పరిగి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 216/2016, భారతీయ శిక్షాస్మృతి సెక్షన్ 302 కింద కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సాక్షుల వాంగ్మూలాలు, వైద్యపరమైన ఆధారాలు, సంఘటనకు సంబంధించిన వస్తువులు, ఇతర కీలక సాక్ష్యాలను సేకరించి న్యాయస్థానంలో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు.

ఈ కేసులో వై. నాగేష్, ఎస్ఐ, పరిగి పోలీస్ స్టేషన్, పి. ప్రసాద్, సీఐ దర్యాప్తు అధికారులుగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం పరిగి సర్కిల్ సీఐ కె. కొండల్ రెడ్డి, పరిగి ఎస్‌హెచ్ఓ బి. మోహన్ కృష్ణ కేసు న్యాయ ప్రక్రియలో సహకరించారు. ప్రాసిక్యూషన్, ట్రయల్ ప్రక్రియలో అదనపు పీపీ మెరాజ్ ఫిర్దౌస్, పీసీ పి. జగన్మోహన్ రెడ్డి, పీసీ ఏ. రాజేష్, పీసీ ఎస్. నిరంజన్ గౌడ్ తదితరులు సమన్వయంతో సహకరించారు.

పోలీసులు సమర్పించిన ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలు, ఇతర సాక్ష్యాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడిపై నేరం రుజువైనట్లు నిర్ధారించింది. దీంతో రావులగల్ల దేవదాసుకు జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.1,00,000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ



స్నేహ మెహ్రా మాట్లాడుతూ.. నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమర్థవంతమైన దర్యాప్తు, నాణ్యమైన సాక్ష్యాల సేకరణ, ప్రాసిక్యూషన్‌తో సమన్వయం ద్వారా నిందితులకు చట్టపరమైన శిక్ష పడేలా జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందన్నారు. కేసులో సమర్థవంతంగా పనిచేసిన అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# కీలక మౌలిక సదుపాయాల రక్షణకు సిఐఎస్ఎఫ్ - ఐఐటి కాన్పూర్ మధ్య కీలక ఒప్పందం

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి) దేశంలోని కీలక మరియు వ్యూహాత్మక మౌలిక సదుపాయాల రక్షణను మరింత పటిష్టం చేసేందుకు కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం సిఐఎస్ఎఫ్ కీలక అడుగు వేసింది. సైబర్ సెక్యూరిటీ మరియు డ్రోన్/యాంటీ-డ్రోన్ టెక్నాలజీలో తన సామర్థ్యాలను బలోపేతం చేసుకునేందుకు సిఐఎస్ఎఫ్ ప్రతిష్టాత్మక ఐఐటి కాన్పూర్‌తో అధికారికంగా అవగాహన ఒప్పందం యంఓయు కుదుర్చుకుంది.

### సైబర్ సెక్యూరిటీ ఒప్పందం

ఈ ఒప్పందం ద్వారా సిఐఎస్ఎఫ్ సిబ్బందికి సైబర్ భద్రతపై ప్రత్యేక శిక్షణ లభించనుంది. కీలక మౌలిక సదుపాయాల పరిరక్షణ, డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ సంఘటనల ప్రతిస్పందన, విపత్తుల పునరుద్ధరణ మరియు కొత్తగా వస్తున్న సైబర్ ముప్పులను ఎదుర్కోవడం పై శిక్షణ ఇస్తారు. ఐఐటి కాన్పూర్ పూర్తి ఉచితంగా అందజేయనుంది. తద్వారా కీలక సంస్థలలో వ్యతిరేకంగా సంసిద్ధత మరింత బలోపేతం కానుంది.



### డ్రోన్ మరియు యాంటీ-డ్రోన్ ఒప్పందం

పెరుగుతున్న డ్రోన్ ముప్పులను దృష్టిలో ఉంచుకుని రెండో ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం యూఏవి కార్యకలాపాలు, డ్రోన్ ఫోరెన్సిక్స్ మరియు కౌంటర్ - యూఏఎస్ సాంకేతికతలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. అలాగే ఉమ్మడి



పరిశోధనలు, సెంటర్ ఆఫ్ ఎక్సిలెన్స్ ఏర్పాటు, అధునాతన సిమిలేటర్లు, ఫోరెన్సిక్ సౌకర్యాల అభివృద్ధితోపాటు స్వదేశీ సాంకేతిక పరిష్కారాలను ప్రోత్సహించనుంది. దేశ భద్రతకు ఈ ఒప్పందం ఒక మైలురాయిగా నిలుస్తుందని సిఐఎస్ఎఫ్ వర్గాలు తెలిపాయి.

# అజయ్ క్లినిక్ సీజ్ చేసినా.. మళ్లీ తెరిచారు!

నిబంధనలకు తూట్లు.. అధికారుల ఆగ్రహం

వైద్యం చేయడం లేదంటూ నిర్వాహకుడి బుకాయింపు.. పునరావృతమైతే కఠిన చర్యల హెచ్చరిక



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** నిబంధనలు పాటించకుండా క్లినిక్ నిర్వహించడంతో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సీజ్ చేసినప్పటికీ.. నిర్వాహకులు తిరిగి క్లినిక్‌ను తెరిచి కార్యకలాపాలు కొనసాగించడం వివాదాస్పదంగా మారింది. హయత్‌నగర్ పాత రోడ్డులోని హెచ్ పి పెట్రోల్ బంక్ సమీపంలో అజయ్ క్లినిక్ పై అధికారులు ఇప్పటికే చర్యలు తీసుకుని సీజ్ చేయగా.. తాజాగా అదే క్లినిక్‌ను తిరిగి తెరిచి రోగులకు వైద్యం అందిస్తున్నట్లు సమాచారం అందడంతో అధికారులు అక్కడికి చేరుకుని నిర్వాహకులను హెచ్చరించారు. అజయ్ క్లినిక్‌కు డాక్టర్ సరిత (ఎంబీబీఎస్) పేరుతో రిజిస్ట్రేషన్ ఉన్నట్లు సమాచారం. అయితే డాక్టర్ సరిత అందుబాటులో లేని సమయంలో అర్హత లేని మరో వ్యక్తి రోగులకు వైద్యం చేస్తున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు గుర్తించిన నేపథ్యంలో క్లినిక్‌ను సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు.

### సీజ్‌కు తూట్లు.. అధికారుల ఆగ్రహం

బుధవారం అధికారులు సీజ్ చేసిన క్లినిక్‌ను నిర్వాహకులు తిరిగి తెరిచినట్లు వైద్యాధికారులకు సమాచారం అందింది. దీంతో అబ్దుల్లాపూర్‌మెట్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక అక్కడికి చేరుకున్నారు. క్లినిక్‌లో ఉన్న నిర్వాహకుడు అజయ్‌ను అధికారులు ప్రశ్నించగా.. తాము రోగులకు ఎలాంటి వైద్యం చేయడం లేదని, కేవలం మెడికల్ షాప్ ద్వారా మందులు మాత్రమే విక్రయిస్తున్నామని చెప్పినట్లు తెలిసింది. దీనిపై డాక్టర్ ప్రియాంక తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిర్యాదు అందిన నేపథ్యంలో తాము సుమారు అరగంట నుంచి అక్కడే ఉండి క్లినిక్‌కు వచ్చి వెళ్తున్న రోగులను గమనిస్తున్నామని తెలిపారు. అధికారులు సీజ్ చేసిన క్లినిక్‌ను నిబంధనలకు విరుద్ధంగా తిరిగి తెరిచి వైద్యం చేయడం ఏమిటని ప్రశ్నించారు.

### రిజిస్ట్రేషన్ ఉంటేనే వైద్యం.. లేదంటే చర్యలు

క్లినిక్ రిజిస్ట్రేషన్ గడువు పూర్తయితే తప్పనిసరిగా నిబంధనల ప్రకారం పునరుద్ధరించుకోవాలని డాక్టర్ ప్రియాంక స్పష్టం చేసినట్లు సమాచారం. క్లియరెన్స్ లేకుండా సంబంధిత అనుమతులు, రిజిస్ట్రేషన్ లేకుండా క్లినిక్‌ను యథేచ్ఛగా తెరిచి కార్యకలాపాలు నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమని హెచ్చరించారు. వెంటనే క్లినిక్‌ను మూసివేయాలని నిర్వాహకుడు అజయ్‌ను ఆదేశించడంతో ఆయన క్లినిక్‌ను మూసివేశారు. సీజ్ చేసిన క్లినిక్‌ను తిరిగి తెరవడం లేదా నిబంధనలకు విరుద్ధంగా వైద్య సేవలు అందించడం వంటి ఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని డాక్టర్ ప్రియాంక హెచ్చరించారు.

### రోడ్డుపైనే వాహనాల పార్కింగ్.. ట్రాఫిక్‌కు ఇబ్బందులు

ఇదిలా ఉండగా అజయ్ క్లినిక్‌కు వైద్యం కోసం వచ్చే రోగులు తమ వాహనాలను రోడ్డుపైనే పార్కింగ్ చేస్తుండటంతో హయత్‌నగర్ పాత రోడ్డులో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని వాహనదారులు ఆరోపిస్తున్నారు. క్లినిక్ వద్ద వాహనాల పార్కింగ్‌కు తగిన ఏర్పాట్లు చేయకపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని




పేర్కొంటున్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ క్లినిక్‌లు నిర్వహించే వారిపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిరంతర తనిఖీలు నిర్వహించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక వెంట ఎంపీహెచ్ఏ మైలారం రఘుపతి ఉన్నారు.

# తిరుపతి బ్రహ్మోత్సవాలలో తాండూరు కళాకారులు



**తాండూరు సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణానికి చెందిన డాన్స్ మాస్టర్స్ రమేష్ బృందం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో నిర్వహించిన బ్రహ్మోత్సవా లలో భాగంగా తెలంగాణ రాష్ట్రం నుంచి వికారాబాద్, నారాయణపేట్, మహబూ బ్నగర్ జిల్లాలకు చెందిన సుమారు 65 మంది కళాకా రులు స్వామివారి బ్రహ్మోత్స వాలలో పాల్గొనే అవకాశం రావడం అదృష్టం అని తాండూరు కలాకారుడు రమేష్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో వేడుకలలో కళా ప్రదర్శన నిర్వహించినప్పటికీ తనకు తన బృందానికి ఇంతటి మహత్కరమైన అవకాశం రావడం నా జన్మ ధన్యమైం దని గుర్తు చేశారు. ముఖ్యంగా ఈ బ్రహ్మోత్సవా లలో లంబాడి లంబాడి, దింసా, మత్తూరి, గుస్సాది నృత్య ప్రదర్శన నిర్వహిం చడంజరిగిందన్నారు.

# నిరంతరాయంగా ఆసరా పెన్షన్ల దరఖాస్తు ప్రక్రియ



**యాలాల్ సెప్టెంబర్ 23 ప్రజాజ్యోతి** తెలంగాణ ప్రభుత్వం అర్హులైన పేదలకు సామాజిక భద్రత కల్పించేందుకు ‘ఆసరా’ పెన్షన్ల దరఖాస్తు ప్రక్రియను అధికారికంగా ప్రారంభించిందని సర్పంచ్ వాణి రమేష్ గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని జుంటుపల్లి గ్రామంలో ఆసరా పెన్షన్ వెరిఫికేషన్ కార్యక్రమంలో భాగంగా స్పెషల్ ఆఫీసర్ శాంతప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ... ఈ దరఖాస్తు విధానం నిరంతరంగా కొనసాగుతుందని, దరఖాస్తు చేసుకోవడానికి ఎటువంటి చివరి తేదీ (లాస్ట్ డేట్) లేదని ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. అర్హత కలిగిన లబ్ధిదారులు గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శిని, లేదా మండల స్థాయిలో మీఇూ కార్యాలయాన్ని సంప్రదించి దరఖాస్తులను సమర్పించవచ్చు అన్నారు. అయితే, గతంలోనే పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు మళ్లీ కొత్తగా అప్లై చేయాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం స్పష్టం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహమ్మద్, గ్రామ ప్రెసిడెంట్ పృధ్వీరాజ్ గౌడ్, ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# దుర్గం చెరువు గ్రామంలోని బీరప్ప గుడి ఆలయం నుంచి గణేష్ నిమజ్జన





**మోమిన్ పెట్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** కార్యక్రమాన్ని గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు, యువజన సంఘాల యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొని గణపతి బప్పా మోరియా అంటూ ఉల్లాసంగా నినాదాలు చేస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని కొనసాగించారు. గ్రామస్తులంతా ఐక్యతతో కలిసి వేడుకల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా గ్రామస్తులు గణపతికి భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలుకుతూ, వినాయకుని ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. గ్రామంలో సుఖసంతోషాలు, ఐక్యత, అభివృద్ధి కొనసాగాలని ఆకాంక్షించారు. వినాయక లడ్డు వేలం పాటలో 60 వేలకు రూపాయలకు కైవసం చేసుకున్న మాజీ సర్పంచ్ కొండకల్ మల్లయ్య. రెండో రోడ్డు వేలంపాటలో37 వేలకు కైవాసం చేస్తున్న. ఆకుల రాజన్న . దేవుని ఆశీర్వాదం మీ కుటుంబాలకు ఉండాలని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు

# మైల్వార్ గ్రామ సభకు ఆటంకాలు కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలని

## జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేసిన


సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్స్



**బషీరాబాద్ సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి** మైల్వార్ గ్రామ సభలకు ఆటంకాలు కలిగిస్తున్న వ్యక్తులు గ్రామ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతి. మైల్వార్ గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు కలిసి వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్లకు తాండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డిని కలిసి, మైల్వార్ గ్రామ సభలకు ఆటంకాలు కలిగిస్తూ అవాంఛనీయ పరిస్థితులు సృష్టిస్తున్న వ్యక్తులపై, అలాగే గ్రామ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలనిలిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ విషయాన్ని పరిశీలించిన అనంతరం, సంబంధిత ఉన్నతాధికారులకు నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. మైల్వార్ గ్రామ సర్పంచ్ సీమ సుల్తాన్,ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికను వ్యభిచారంలోకి నెట్టిన నిందితుడికి పదేళ్ల జైలు

**రూ.30 వేల జరిమానా..**
**బాధితురాలికి రూ.లక్ష పరిహారం**
**హయత్‌నగర్ పోలీసుల దర్యాప్తుతో నిందితుడికి శిక్ష ఖరారు**




**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** మైనర్ బాలికను అక్రమంగా ఇతరుల వద్దకు పంపించి వ్యభిచారంలోకి నెట్టిన కేసులో నిందితుడికి రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్‌లోని అత్యవసర విచారణ, అత్యాచారం--పోక్సో కేసుల ప్రత్యేక న్యాయస్థానం పదేళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. దీంతోపాటు రూ.30 వేల జరిమానా చెల్లించాలని, బాధితురాలికి రూ.1 లక్ష పరిహారం అందించాలని న్యాయస్థానం ఆదేశించింది. హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వాస్పరి కాలనీ, ప్లాట్ నంబర్ 32లోని గదిలో 2024 నవంబర్ 11కు ముందు ఈ ఘటన జరిగినట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలి తరఫున 2024 నవంబర్ 11న అందిన ఫిర్యాదు మేరకు హయత్‌నగర్ పోలీసులు నేరం నంబర్ 1268/2024 కింద భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత సెక్షన్లతోపాటు అనైతిక వ్యభిచార నిరోధక చట్టం, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.

**అక్రమ లాభాల కోసం బాలికను వ్యభిచారంలోకి...**

కేసు దర్యాప్తులో ప్రధాన నిందితుడు బనోత్ రాజు అలియాస్ జ్యోతి (38), యాదాద్రి-భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గుర్రాలదండి గ్రామంలోని గోద్కతండకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. బాధిత మైనర్ బాలికను తన గదికి తీసుకువెళ్లి, అక్కడికి ఇతర పురుషులను రప్పించి వారి నుంచి డబ్బులు తీసుకున్నట్లు దర్యాప్తులో తేలింది. అక్రమ లాభాల కోసం బాలికను ఇతర పురుషులతో బలవంతంగా వ్యభిచారంలోకి నెట్టినట్లు పోలీసులు వెల్లడించారు.అదే కేసులో మరో నిందితుడు ఆనంద్ (గుంటూరు, ఆంధ్రప్రదేశ్) బాధిత మైనర్ బాలికను వివాహం చేసుకుని లైంగికంగా దోపిడీ చేసినట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు.

**పోలీసుల దర్యాప్తు.. కోర్టులో బలమైన వాదనలు**

కేసును హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి. నాగరాజ్ గౌడ్ దర్యాప్తు చేశారు. అదనపు ప్రభుత్వ న్యాయవాదులు కృష్ణ ప్రసన్న, పి. సత్యనారాయణ కోర్టులో వాదనలు వినిపించారు. విచారణ సందర్భంగా ప్రధాన నిందితుడు బనోత్ రాజు అలియాస్ జ్యోతిని దోషిగా నిర్ధారించిన న్యాయస్థానం బుధవారం (23.09.2026) పదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.30 వేల జరిమానా విధించింది. బాధితురాలికి రూ.1 లక్ష పరిహారం మంజూరు చేసింది.కేసు దర్యాప్తులో రిమాండ్ కేసు డైరీ, పార్ట్-2 కేసు డైరీలు, అభియోగపత్రం, ఇతర కోర్టు పత్రాల తయారీతోపాటు కేసు రికార్డుల నిర్వహణలో స్టేషన్ రైటర్లు కె. సంజీవరెడ్డి, కె. వీరబాబు సహకరించారు. కోర్టు విధుల్లో రాజ్‌మోహన్ (హెడ్ కానిస్టేబుల్-3729), చందర్ (హెడ్ కానిస్టేబుల్-2861), సమన్ల విధుల్లో వినోద్ (పీసీ-9724) విధులు నిర్వహించారు. నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించడంతోపాటు, ప్రాసిక్యూషన్‌కు సహకరించిన పోలీసు అధికారులు, సిబ్బందిని హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్. శంకరయ్య అభినందించారు.

# రాజేంద్రనగర్ లో విషాదం, పెర్ల్ ప్రైవేట్ ఆసుపత్రిలో మూడు రోజుల పసికందు మృతి

**వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ బంధువులు ఆందోళన**
**కన్నీరు మున్నేరుగా విలపిస్తున్న కుటుంబ సభ్యులు**
**ఆస్పత్రి యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని బంధువులు ఆందోళన**
**ఆసుపత్రి యాజమాన్యానికి బంధువుల మధ్య వాగ్వివాదం, పరిస్థితి ఉద్రిక్తత**
**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న రాజేంద్రనగర్ పోలీసులు**










రాజేంద్రనగర్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి) మూడు రోజుల పసికందు వైద్యుల నిర్లక్ష్యంతో మృతి చెందిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హైదర్ గూడ నుండి బాపూఘాట్ రోడ్డులో విషాద ఘటన చోటుచేసుకుంది.

రంగారెడ్డి జిల్లా కాటేదాన్ కు చెందిన శాలినికి సోమవారం హైదర్గూడా లోని పెర్ల్ ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రసవం జరిగింది. పుట్టిన మొదటి రోజు బాబు బాగానే ఉన్నాడు.. రెండో రోజుకి కడుపునొప్పితో తీవ్రంగా బాధపడ్డాడు. ఆస్పత్రిలో చిన్నపిల్లల వైద్యుడు లేకపోవడంతో సరైన వైద్యం అందకపోవడంతో పసికందు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. దీంతో ఆసుపత్రి సిబ్బంది మంగళవారం సాయంత్రం అంకుర హాస్పిటల్ కు రిఫర్ చేశారు. అప్పటికే పసికందు ఆరోగ్యం క్షీణించడంతో శిశువు మృతి చెందాడు. వైద్యుల నిర్లక్ష్యం, సరైన సమయంలో చిన్నపిల్లల వైద్యుడు అందుబాటులో లేకపోవడం వల్లే తమ బిడ్డ మృతి చెందిందని తల్లిదండ్రులు శాలిని, అనిరుద్ గౌడ్ లు ఆరోపించారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 17 ఏళ్ల తర్వాత కుటుంబంలో మగ సంతానం కలగడంతో ఎంతో సంతోషించిన కుటుంబానికి ఈ ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. పుట్టిన మరుసటి రోజే శిశువు తీవ్ర అస్వస్థతకు గురైనప్పటికీ ఆసుపత్రి సిబ్బంది సరైన వైద్యం అందించలేదని తల్లిదండ్రులు ఆరోపించారు.మూడు రోజులపాటు పరిస్థితిని పట్టించుకోకుండా కాలయాపన చేశారని పేర్కొన్నారు. పరిస్థితి విషమించి శిశువు అపస్మారక స్థితిలోకి వెళ్లిన అనంతరం చివరి క్షణాల్లో అంకురా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అక్కడికి చేరుకున్న 12 గంటలకే శిశువు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. దీంతో ఆగ్రహించిన బంధువులు పెర్ల్ ప్రైవేట్ ఆసుపత్రి వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యంపై అద్దాలను ధ్వంసం చేశారు. ఈ ఘటనకు సంబంధించి బాధ్యులపై విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆసుపత్రి వద్దకు చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారు.ఆసుపత్రి యాజమాన్యంపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఇప్పటికైనా రంగారెడ్డి జిల్లా వైద్య అధికారి డిఎంహెచ్వో ఆసుపత్రి పై తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని బంధువులు కోరారు.

## భాగ్యనగరంలో తగ్గిన రియల్ జోరు...
# నిలబెడుతున్న ఐటీ, జీసీసీలు

**హైదరాబాద్ :** కొన్నేళ్లుగా అనూహ్యమైన వృద్ధిని నమోదు చేసిన హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం ఇప్పుడు కాస్త నెమ్మదించింది. నివాస గృహాల విక్రయాలు మందగించినప్పటికీ, రికార్డు స్థాయిలో ఆఫీస్ స్పేస్ లీజింగ్, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీ) విస్తరణతో ఉద్యోగాల ఆధారిత డిమాండ్ బలంగా ఉంది. దీంతో రియల్టీ రంగం కుప్పకూలిపోయే ప్రమాదం ఏమీ లేదని, కాస్త జాగ్రత్తపడే దశలోకి ప్రవేశించిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక ప్రకారం, 2026 ప్రథమార్ధంలో హైదరాబాద్‌లో 19,249 నివాస గృహాల అమ్మకాలు జరిగాయి. ఇది గతేడాదితో పోలిస్తే కేవలం ఒకశాతం మాత్రమే అధికం. కొత్త ప్రాజెక్టుల ప్రారంభం 2 శాతం తగ్గి 20,466 యూనిట్లుగా నమోదైంది. అయితే, ఇళ్ల సగటు ధరలు మాత్రం 7 శాతం పెరిగి చదరపు అడుగుకు రూ. 8,258కి చేరాయి. అమ్ముడుకాని ఇళ్ల సంఖ్య 3 శాతం పెరిగి 56,095 యూనిట్లకు చేరింది. గచ్చిబౌలి, కొండాపూర్, కోకాపేట, నియోపోలిస్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి పశ్చిమ హైదరాబాద్ ప్రాంతాలు ఇప్పటికీ మార్కెట్‌లో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి.అయితే, క్రెడాయ్ హైదరాబా ద్-క్రిమ్యాట్రిక్స్ నివేదికలో భిన్నమైన గణాంకాలు వెల్లడయ్యా యి. ఈ నివేదిక ప్రకారం, ఈ ఏడాది ప్రథమార్ధంలో అమ్మకాలు 13 శాతం తగ్గి 26,068 యూనిట్లుగా నమోదయ్యాయి.నివాస గృహాల మార్కెట్ మిశ్రమంగా ఉన్నప్పటికీ, వాణిజ్య సముదాయాల మార్కెట్ మాత్రం దూసుకుపోతోంది. 2026 ప్రథమార్ధంలో ఆఫీస్ స్పేస్ లావాదేవీలు 29 శాతం పెరిగి రికార్డు స్థాయిలో 7.5 మిలియన్ చదరపు అడుగులకు చేరాయి. ఇందులో జీసీసీల వాటానే 45 శాతం (3.4 మిలియన్ చదరపు అడుగులు) ఉండటం గమనార్హం. ప్రస్తుతం నగరంలో 515కు పైగా జీసీసీలు ఉండగా, వీటిలో 3 లక్షల మందికి పైగా నిపుణులు పనిచేస్తున్నారు. రాబోయే 3-5 ఏళ్లలో జీసీసీల ద్వారా మరో 8-12 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్‌కు డిమాండ్ ఏర్పడవచ్చని అనరాక్ రీసెర్చ్ అంచనా వేసింది. "జీసీసీల విస్తరణ నగరంలో రియల్ ఎస్టేట్ డిమాండ్‌ను గణనీయంగా పెంచుతోంది" అని అనరాక్ గ్రూప్ ఛైర్మన్ అనూజ్ పురి తెలిపారు.మరోవైపు, ప్రతిపాదిత మెట్రో ఫేజ్-2, రీజినల్ రింగ్ రోడ్ వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు కూడా రియల్టీ అంచనాలను ప్రభావితం చేస్తున్నాయి. అయితే, పెరుగుతున్న ధరల వల్ల అందుబాటు ధరల్లో ఇళ్లు దొరకడం సవాలుగా మారుతోంది. డెవలపర్లు ఎక్కువగా ప్రీమియం ప్రాజెక్టులపదృష్టి పెడుతున్నారు.మొత్తం మీద హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ ఒక పరిణితి చెందిన దశకు చేరుకున్నట్లు కనిపిస్తోంది. ఉద్యోగ కల్పన, మౌలిక సదుపాయాలు, అందుబాటు ధర వంటి అంశాలే భవిష్యత్తులో ఈ రంగం వృద్ధిని నిర్దేశించనున్నాయని స్పష్టమవుతోంది.

# ద్విచక్ర వాహనం చెట్టుకు ఢీకొని వ్యక్తి మృతి

**యాచారం, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో ద్విచక్ర వాహనం ఓ చెట్టుకు ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందాడు. ఈనెల 22న తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది. బుధవారం యాచారం పోలీసులు తెలిపిన వివరాల మేరకు చిలుకూరి విజయ్ కుమార్ (25) ద్విచక్ర వాహనంపై తుక్కుగూడ నుంచి తన సొంత గ్రామమైన గురజాల పల్నాడుకు వస్తున్నాడు. అయితే ఈ క్రమంలో ఆయన గుణగల్ ఎక్స్ రోడ్డు దాటగానే ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో రోడ్డు పక్కనే ఉన్న చెట్టుకు ఢీకొట్టాడు. దీంతో ఆయనకు తీవ్ర గాయాలు కావడంతో సమాచారం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని చికిత్స నిమిత్తమై ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారని డ్యూటీ డాక్టర్లు నిర్ధారించారని చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

# రూ.32 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం



**మేడ్చల్, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట్ పురపాలక సంఘం పరిధిలోని వివిధ వార్డుల్లో రూ.32 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ లావుడ్యా శ్రీదేవి రమేష్ బుధవారం శంకుస్థాపన చేశారు. శ్రీరంగవరం, 17, 18, 20వ వార్డుల్లో హైమాస్ట్ లైట్స్ , సీసీ రోడ్లు, మంచి నీటి పైపులైన్స్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ,అంగన్వాడీ ప్రహరీ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ మేకల రజిత దేవేందర్ రెడ్డి, కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు ఓం ప్రకాష్,వరలక్ష్మి సురేందర్,నరసింహ,శారద రాజు, మహేశ్వరి రాజేష్,కుమార్,శ్రీలత రమేష్,సురేష్ రెడ్డి,భాస్కర్,నిషిత బుచ్చి రెడ్డి,అర్చన శ్రీనివాస్,మున్సిపల్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# యెన్కెపల్లి బస్‌స్టాప్ పైకి బాల్కనీ నిర్మాణం

**భవన యజమానితో మాట్లాడి తొలగించిన 9 వ వార్డ్ కౌన్సిలర్ ప్రభాకర్**




**మొయినాబాద్ :సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి బస్‌స్టాప్‌పైకి బాల్కనీ నిర్మాణం చేపట్టడంతో 9వ వార్డు కౌన్సిలర్ ముడిగొండ ప్రభాకర్ యాదవ్ స్పందించారు. బస్‌స్టాప్‌కు ఆనుకుని నిర్మిస్తున్న భవనంలో భాగంగా బాల్కనీని బస్‌స్టాప్‌పైకి వచ్చే విధంగా ఏర్పాటు చేయడాన్ని స్థానికులు కౌన్సిలర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో కౌన్సిలర్ ప్రభాకర్ సంఘటనా స్థలానికి వెళ్లి భవన యజమానితో మాట్లాడారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, బస్‌స్టాప్‌కు ఆటంకం ఏర్పడకుండా నిర్మాణాన్ని మార్చాలని సూచించారు. అనంతరం బస్‌స్టాప్‌పైకి వచ్చిన బాల్కనీ నిర్మాణాన్ని తొలగించేలా చర్యలు తీసుకున్నారు. బస్‌స్టాప్ ప్రజల రాకపోకలకు, ప్రయాణికుల వేచి ఉండేందుకు ఉపయోగపడుతుందని, దానిపై ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని కౌన్సిలర్ తెలిపారు. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. కౌన్సిలర్ చర్యతో ప్రయాణికులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# భక్తిశ్రద్ధలతో.. గణనాథునికి పూజలు!

**కౌకుంట్ల ఆరో వార్డులో లంబోదర వినాయక కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు**
**పూజల్లో పాల్గొన్న సర్పంచ్ బార్లపల్లి మల్లారెడ్డి, బచ్చుంగారి నాగేశ్వర్‌రెడ్డి**
**భక్తులకు అన్నప్రసాద వితరణ చేసిన తలారి మహేందర్, శ్రీకాంత్ దంపతులు**



**చేవెళ్ల, సెప్టెంబరు 23 (ప్రజాజ్యోతి):** చేవెళ్ల మండలం కౌకుంట్ల గ్రామంలోని ఆరో వార్డులో లంబోదర వినాయక కమిటీ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రతిరోజూ గణనాథునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తూ భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుంటున్నారు. దీంతో వార్డులో పండుగ సందడి నెలకొంది. బుధవారం గ్రామ సర్పంచ్ బార్లపల్లి మల్లారెడ్డి, సీనియర్ నాయకుడు బచ్చుంగారి నాగేశ్వర్‌రెడ్డి, నాగార్జున రెడ్డి వినాయక మండపాన్ని సందర్శించి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ వార్డు సభ్యుడు తలారి మహేందర్ దంపతులు, శ్రీకాంత్ దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణను సర్పంచ్ బార్లపల్లి మల్లారెడ్డి ప్రారంభించారు. భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గణనాథుడి లడ్డూలకు లక్షల ధరలు!

జర్నలిస్ట్ కాలనీలో రూ.3.81 లక్షలు
సాయినగర్‌లో రూ.1.42 లక్షలు.. రావులపల్లిలో రూ.1.40 లక్షలు
చిన్న లడ్డూకు సైతం రూ.40 వేలు.. వేలాల్లో భక్తుల ఉత్సాహం





**చేవెళ్ల, సెప్టెంబరు 23 (ప్రజా జ్యోతి):** వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చేవెళ్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో గణనాథుడి లడ్డూ వేలం పాటలు సందడిగా సాగాయి. స్వామివారి ప్రసాదాన్ని సొంతం చేసుకునేందుకు భక్తులు పోటీపడ్డారు. దీంతో లడ్డూలకు భారీ ధరలు పలికాయి. జర్నలిస్ట్ కాలనీలో గణనాథుడి లడ్డూ అత్యధికంగా రూ.3.81 లక్షలకు అమ్ముడుపోయింది. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని జర్నలిస్ట్ కాలనీలో నిర్వహించిన వేలంలో మహాదేవ్ గ్రూప్ సభ్యులు రూ.3,81,000లకు లడ్డూను కైవసం చేసుకున్నారు. ఎంకమొల్ల మల్లేశ్, కావలి కార్తిక్, కావలి ప్రవీణ్, చనువెల్లి మల్లేశ్, మేకల అఖిల్, దండు మహేందర్, ఎటికెన్ ప్రభాకర్, కందేగాని ప్రశాంత్‌గౌడ్, భోనగిరి చంద్రశేఖర్ యాదవ్ కలిసి లడ్డూను సొంతం చేసుకున్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ 13వ వార్డు సాయి నగర్ కాలనీలోని ఓం సాయి స్టూడియో వద్ద నిర్వహించిన లడ్డూ వేలంలో వీఎస్‌బీసీ టీం రూ.1,42,000లకు లడ్డూను దక్కించుకుంది. వేలం సందర్భంగా భక్తులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రావులపల్లి గ్రామంలో వినాయకుడి నిమజ్జనోత్సవం సందర్భంగా నిర్వహించిన వేలంలో ఉప సర్పంచ్ బూర్ల అనూష--అంజన్ కుమార్ రూ.1,40,000లకు లడ్డూను కైవసం చేసుకున్నారు. చిన్న లడ్డూను బూర్ల శ్రీనివాస్ రూ.40,000లకు దక్కించుకున్నారు. వేలంపాటలో సర్పంచ్ గోటూరి రామచంద్రయ్యగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్, కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# విగ్నేశ్వరుడి లడ్డూ రూ.1.22 లక్షలకు కైవసం హొటల్ రాములు

చిన్న లడ్డూను రూ.66,900కు దక్కించుకున్న మధు దాదా





**బషీరాబాద్, సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర శ్రీ సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ వేలంలో ప్రధాన లడ్డూను హోటల్ రాములు రూ.1,22,000లకు కైవసం చేసుకున్నారు. అలాగే చిన్న లడ్డూను మధు దాదా రూ.66,900లకు దక్కించుకున్నారు.వేలంలో విజేతలుగా నిలిచిన హోటల్ రాములు, మధు దాదాలను శ్రీ సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు సన్మానించి, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పవన్ ఠాకూర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాబ్ ఎక్కుతుండగా ముద్దుపెట్టుకున్న సెక్యూరిటీ గార్డ్

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఓ మహిళా సాఫ్ట్‌వేర్ ఉద్యోగి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సెక్యూరిటీ గార్డ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందిరానగర్ ప్రాంతంలో ఈ ఘటన వెలుగుచూసింది.ఓ మహిళా సాఫ్ట్‌వేర్ ఉద్యోగి క్యాబ్ ఎక్కేందుకు ప్రయత్నిస్తుండగా, రాజ్‌కుమార్ అనే సెక్యూరిటీ గార్డ్ ఆమె వద్దకు వచ్చాడు. ఒక్కసారిగా ఆమెను పక్కకు లాగి బలవంతంగా ముద్దు పెట్టుకున్నాడు. ఈ ఆకస్మిక పరిణామంతో గ్భ్రాంతికి గురైన బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు.అనంతరం బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సంఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు. ఫుటేజ్ ఆధారంగా నిందితుడిని ఝార్ఖండ్‌కు చెందిన రాజ్‌కుమార్‌గా గుర్తించి, అదుపులోకి తీసుకున్నారు. పారిపోయిన నిందితుడు జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన సెక్యూరిటీ గార్డు రాజ్‌కుమార్‌గా గుర్తించిన పోలీసులు, సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా, టెక్నాలజీ సాయంతో అతడిని అరెస్ట్ చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి తదుపరి విచారణ చేపట్టారు.నిందితుడిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. నడిరోడ్డుపై జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

## రైతుల పోరాటంతోనే ప్రభుత్వం దిగొచ్చింది: జూరాల నీటి విడుదలపై కేటీఆర్

**హైదరాబాద్ :** జూరాల ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలకు అధికారులు నీటిని విడుదల చేసిన పరిణామంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. "పోరాడితే పోయేదేమీ లేదు.. బానిస సంకెళ్లు తప్ప" అనే ప్రసిద్ధ నినాదాన్ని గుర్తుచేస్తూ...

# క్రమశిక్షణే విద్యార్థుల విజయానికి మూలం

డ్రగ్స్ నిర్మూలన విద్యార్థులతోనే సాధ్యం
వైఏసీ ఆధ్వర్యంలో డ్రగ్స్ అవగాహన



**హైదరాబాద్ (ప్రజాజ్యోతి)** విద్యార్థులకు క్రమశిక్షణే ప్రధాన ఆయుధం అని, చదువుపై దృష్టి పెట్టి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి అన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ మరియు తెలంగాణ ఈగల్ పోలీస్ ఆధ్వర్యంలో అంబర్ పేట ప్రగతి విద్యానికేతన్ పాఠశాలలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ మహమ్మారికి అలవాటు పడితే బంగారు జీవితం నాశనం అవుతుందన్నారు. జీవితాలను నాశనం చేసే ఒక మహమ్మారి అని దానిని అదిలోనే తుంచి వేయాలన్నారు. డ్రగ్స్ లేని సమాజం విద్యార్థులతోనే సాధ్యమని, మీ చుట్టు ప్రక్కల కాని, మీ ప్రాంతంలో కాని డ్రగ్స్ వాడినట్లు అనుమానం వస్తే 1908 నంబర్ కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు. అంబర్ పేట ఏఎస్ఐ రామాంజి నాయక్ మాట్లాడుతూ మీరు ఒక గొప్ప ఆశయం పెట్టుకొని ముందుకు పోవాలని, డ్రగ్స్, ర్యాగింగ్ కు బానిసలుగా మారి జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. అనంతరం విద్యార్థులచే డ్రగ్స్ రహిత సమాజం కోసం నేను సైతం ముందుంటానని ప్రతిజ్ఞ చేపించారు. డ్రగ్స్ వాడితే జరిగే అనర్థాలపై మొబైల్ వ్యాన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ బృందం సాయి కిరణ్, విక్రమ్, శ్రీదేవి రెడ్డి, రవి కుమార్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

# అమీర్ పేట్ లో ఘనంగా 11వ ఆయుర్వేద దినోత్సవ వారోత్సవాలు

సీనియర్ మెడికల్ ఆఫీసర్ జయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహణ
యోగ వాకథన్ పేరుతో అవగాహన కార్యక్రమం




**అమీర్ పేట్,సెప్టెంబర్23(ప్రజాజ్యోతి) :** ఆయుర్వేదం మరియు ఆయుష్ విధానాలకు సంబంధించిన అవగహన కార్యక్రమాలలో భాగంగా ఆయుర్వేద మరియు హోమియోపతి చికిత్స ప్రాముఖ్యత గురించి సీనియర్ మెడికల్ ఆఫీసర్ జయశ్రీ వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ హోమియో డిస్పెన్సరీ అమీర్ పేట్ వారి ఆధ్వర్యంలో డీకే రోడ్ లోని ప్రభుత్వ పాఠశాలలో యోగ వాకథన్ పేరుతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయుర్వేద మరియు హోమియోపతి చికిత్స విధానములోని సమతుల్యత ఆహారం, కాలానుగుణ పండ్ల లలో గల పోషకాలు, కూరగాయలు తదితర ప్రాముఖ్యతల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్ జయశ్రీ, ఔషధ నిపుణులు అలివేలు, యోగ నిపుణులు సంతోష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# యెన్కెపల్లి ఆహ్లాదకరమైన వాతావరణంలో సహజసిద్ధంగా గణనాథుడి ప్రతిష్ఠాపన

బ్రదర్స్ యూత్ సభ్యుల డెకరేషన్ అదుర్స్



**మొయినాబాద్: సెప్టెంబర్ 23 ( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో బ్రదర్స్ యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయక మండపం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. వినాయక చవితి సందర్భంగా యువత వినూత్న ఆలోచనతో మండపాన్ని అందంగా అలంకరించి భక్తులను ఆకట్టుకుంటున్నారు. ప్రకృతికి దగ్గరగా ఉండేలా సహజసిద్ధమైన వస్తువులతో డెకరేషన్ చేయడం విశేషంగా నిలిచింది. ఆహ్లాదకరమైన వాతావరణంలో గణనాథుడిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మండపం చుట్టూ చేసిన అలంకరణ భక్తులను ఆకర్షించేలా ఉండడంతో స్థానికులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. ప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్భంగా బ్రదర్స్ యూత్ సభ్యులు కలిసి గణపతిని ప్రతిష్ఠించి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. కుమ్మరి సాయి ఆధ్వర్యంలో తోటి బ్రదర్స్ యూత్ సభ్యులు ఉత్సవాల ఏర్పాట్లలో చురుగ్గా పాల్గొంటున్నారు. భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ, యువత ఐక్యతను చాటుతున్నారు. గణనాథుడి దర్శనం కోసం యెన్కెపల్లి గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వినాయక ఉత్సవాలు గ్రామంలో సందడి వాతావరణాన్ని నెలకొల్పాయి.

# ఈనెల 27న జిల్లా సీనియర్ ఖో-ఖో ఎంపికలు



**శామీర్‌పేట్, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి)** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సీనియర్ ఖో-ఖో పురుషులు, మహిళల జట్ల ఎంపికలు ఈనెల 27న సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు జిల్లా ఖో-ఖో సంఘం ప్రధాన కార్యదర్శి తోట జయప్రకాష్ తెలిపారు. ఉదయం 9 గంటలకు ఎంపికలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ప్రతిభ ఆధారంగా క్రీడాకారులను ఎంపిక చేసి, వచ్చే నెల నల్లగొండ జిల్లాలో జరిగే 59వ రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు ఒరిజినల్ ఆధార్ కార్డును వెంట తీసుకురావాలని సూచించారు. మరిన్ని వివరాలకు జిల్లా ఖో-ఖో సంఘం అధ్యక్షురాలు మంజుల 9848288170, ప్రధాన కార్యదర్శి తోట జయప్రకాష్ 9356663477 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

# మొక్కల పెంపకంతోనే బావితరాలకు మనుగడ

జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**శామీర్ పేట్, సెప్టెంబర్ 23,(ప్రజాజ్యోతి)** మొక్కల పెంపకంతోనే భావితరాలకు మనుగడ సాధ్యమవుతుందని, భవిష్యత్ తరాలకు సహజ వనరులను అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. బుధవారం వనమహోత్సవం--2026 కార్యక్రమంలో భాగంగా మూడుచింతలపల్లి మున్సిపాలిటీలోనీ కొల్తూరు 16,19 వార్డులలోనీ ప్రైమరీ స్కూల్ మరియు జిల్లా పరిషత్ హై స్కూల్ లో మున్సిపల్ చైర్మన్ జాం రవి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని భావితరాలకు అందించాలంటే విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించి చెట్లుగా పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రకృతి సంపదను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, మండల విద్యాధికారి భాగ్యమణి, వైస్ చైర్ పర్సన్ మరియు కౌన్సిలర్ గిరిపల్లి రమేష్,నాయకులు దత్తు గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడి లడ్డూకు రూ.1.72 లక్షలు!

లడ్డూను దక్కించుకున్న కౌన్సిలర్ కృష్ణ నాయక్



**చేవెళ్ల, సెప్టెంబరు 23 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల పట్టణ కేంద్రంలోని సీపీఐ కాలనీ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం లడ్డూ వేలం పాట నిర్వహించారు. భక్తుల సమక్షంలో ఉత్సాహంగా సాగిన వేలంలో లడ్డూకు రూ.1,72,201 ధర పలికింది. స్థానిక కౌన్సిలర్ మూడవత్ కృష్ణ నాయక్ ఈ లడ్డూను దక్కించుకుంది. స్వామివారి లడ్డూను ప్రసాదంగా సొంతం చేసుకోవడం ఆనందంగా ఉందని కృష్ణ నాయక్ కుటుంబ సభ్యులు తెలిపారు. వేలం కార్యక్రమంలో భక్తులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లడ్డూ వేలం సందర్భంగా కాలనీలో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో లంబోదర యూత్ అసోసియేషన్ సభ్యులు ఇంద్రపాటి అరుణ్‌రెడ్డి, బలగల్ల సురేందర్, యూత్ సభ్యులు నాని, సత్తి, శివ, లడ్డూ, రఘు, కాలనీ భక్తులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.